## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

నిరంతర వార్తా ప్రవాహం




JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:281 | బుధవారం మే 13, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00

# స్పీకర్ పోస్ట్‌పై విజయ్ స్టోరీ:

## అసెంబ్లీలో తొలి ప్రసంగమే వైరల్

తమిళనాడు శాసనసభ స్పీకర్ ఎన్నిక సమయంలో ఆసక్తికర సన్నివేశం జరిగింది. సీఎం విజయ్ స్పీకర్ ఎన్నిక వెనక స్టోరీని చెప్పి నవ్వులు పూయించారు. శాసనసభలో తన తొలి ప్రసంగంతోనే అందరినీ ఆకట్టుకున్నారు. థౌజండ్‌లైట్స్ నియోజకవర్గం నుంచి ఎన్నికైన జేసీడీ ప్రభాకర్ మంగళవారం స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నియ్యారు. ఆయన్ను శాసనసభలో ప్రతిపక్ష నేతగా ఉన్న ఉదయనిధి స్టాలిన్ స్పీకర్ కుర్చీలో కూర్చోబెట్టారు. అలా కూర్చోబెట్టడం వెనక కథను విజయ్ సరదాగా వివరించారు. "భారతదేశం అనుసరిస్తోన్న పార్లమెంటరీ సంప్రదాయాలలో ఎక్కువగా బ్రిటన్ నుంచి తీసుకున్నవే. తొలినాళ్లలో బ్రిటన్‌లో స్పీకర్ పదవిని అత్యంత ప్రమాదకరంగా భావించేవారు. ఎందుకంటే పార్లమెంట్ తీసుకున్న నిర్ణయాలను చక్రవర్తికి చేరవేయాల్సిన బాధ్యత స్పీకర్‌దే.



2లో..

# అంగన్‌వాడీ అక్రమాల్లో 'సిడిపిఓ' హస్తం?

-- ఫైళ్ల పేరుతో అధికారుల దోబూచులాటపై గ్రామస్తుల ఆగ్రహం!

**రాప్తాడు, మే 12:** రాప్తాడు మండలం ఎర్రగుంట అంగన్‌వాడీ కేంద్రంలో జరుగుతున్న పౌష్టికాహారం పక్కదారి పట్టే వ్యవహారం ఇప్పుడు జిల్లాలో సంచలనంగా మారింది. చిన్నారుల నోరు కొట్టి, గర్భిణుల పౌష్టికాహారాన్ని అమ్ముకుంటున్న టీచర్ జి. సులోచన రెడ్డి వెనుక సిడిపిఓ (CDPO) అండదండలు పుష్కలంగా ఉన్నాయనే బలమైన అనుమానాలను గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు.



2లో..

# అసోం సీఎంగా హిమంత బిశ్వశర్మ ప్రమాణ స్వీకారం

గువాహటిలో అత్యంత ఘనంగా జరిగిన కార్యక్రమంలో అసోం 15వ ముఖ్యమంత్రిగా హిమంత బిశ్వశర్మ ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆర్య ఆధ్వర్యంలో ప్రమాణం చేయించారు.




ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరు

27 మే 2024, సోమవారం | గువాహటి, అసోం

**కార్యక్రమం ముఖ్యాంశాలు**

- ప్రధాన నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరు
- ఎన్డీఏ సీఎం చంద్రబాబు, ఇతర ఎన్డీఏ ముఖ్యమంత్రులు, నేతల సందడి
- ప్రజల అభివృద్ధే లక్ష్యంగా పని

**ప్రగతికి నూతన అధ్యాయం.. అభివృద్ధికి పూర్తి మద్దతు**



ప్రధాని స్వీకార వేదికపై ప్రధాని నరేంద్ర మోదీ, చంద్రబాబు, హిమంత బిశ్వశర్మ, ఎన్డీఏ నేతలు, గిరిజన మహిళలు

**ప్రజా సేవే నా ధ్యేయం**
అసోం ప్రజల ఆశీస్సులతో ఈ బాధ్యత స్వీకరిస్తున్నాను. అభివృద్ధి, సంక్షేమం, పారదర్శకతతో ముందుకు సాగుతాం.
--- హిమంత బిశ్వశర్మ

**అసోం అభివృద్ధికి పూర్తి మద్దతు**
అసోం ప్రగతికి కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుంది. ఈశాన్య భారత్ అభివృద్ధే మా లక్ష్యం.
--- నరేంద్ర మోదీ

అస్సాం ముఖ్యమంత్రిగా హిమంత బిశ్వశర్మ ప్రమాణస్వీకారం చేశారు. అస్సాంలో వరుసగా రెండోసారి సీఎం పదవిని చేపట్టిన తొలి భాజపా నేతగా హిమంత నిలిచారు. ఆయనతో పాటు మరో నలుగురు మంత్రులు ప్రమాణం చేశారు. ఉదయం 11.40 గంటలకు గువాహటిలోని వెటర్నరీ కాలేజీ ఫీల్డ్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు. బిశ్వ శర్మతో పాటు బీజేపీ నుంచి ఇద్దరు, ఏజీపీ, బీపీఎఫ్ నుంచి ఒక్కొక్కరు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. అస్సాంలో బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రావడం ఇది వరుసగా మూడోసారి కాగా, అసోం ముఖ్యమంత్రిగా శర్మ పగ్గాలు చేపట్టడం రెండోసారి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, పలువురు కేంద్ర మంత్రులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సహా పలువురు ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రులు హాజరయ్యారు. హిమంత బిశ్వ శర్మతో పాటు రామేశ్వర్ తేలి, అతుల్ బోరా, చరణ్ బోరో, అజంతా నియోగ్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, కొత్త టీమ్‌తో కలిసి పూర్తి అంకితభావంతో పటిష్టమైన, మరింత అభివృద్ధి చెందిన, సుసంపన్నమైన అస్సాంను నిర్మిస్తామని శర్మ ప్రకటించారు. హిమంత బిశ్వ శర్మ తొలిసారి 2021లో సీఎంగా ప్రమాణ స్వీకారం చేసారు. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించి వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చింది. మొత్తం 126 స్థానాల్లో ఎన్డీయే 102 సీట్లు గెలుచుకుంది. బీజేపీ 82 సీట్లు దక్కించుకోగా, భాగస్వామ్య

# 'ఏపీ, తెలంగాణ అవసరాల మేరకు కృష్ణా జలాలను వినియోగించుకోవాలి'



2లో..

# షూటింగ్ జరిగే ప్రాంతం పేరు సబ్‌టైటిల్స్‌లో వేయాలి:

## కందుల దుర్గేష్



2లో..

# జూన్ 2న ఇందిరమ్మ ఇళ్ల రెండోవిడుత పంపిణీ

- రెండోవిడతపై 21న కేబినేట్‌లో ఖరారు చేస్తాం
- స్పెషల్ డ్రైవ్ ద్వారా డబుల్ ఇళ్లు పంపిణీ
- అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి




2లో..

# ప్రతి నియోజకవర్గంలో 25కిపైగా ఆలయాల నిర్మాణం:



2లో..

కామన్ గుడ్ ఫండ్ (సీజీఎఫ్) కింద రాష్ట్రంలో 706 ఆలయాలు మంజూరైనట్లు ఏపీ దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు.

# కొత్తగా 5 ఫైర్ స్టేషన్ల ఏర్పాటు

- దశలవారిగా 1275 ఖాళీల భర్తీ
- పారిశ్రామిక ప్రాంతాల్లో ఇండస్ట్రీల భాగస్వామ్యం
- అధికారులతో సమీక్షలో హోంమంత్రి అనిత

రాష్ట్రంలో అగ్నిమాపక సేవల సామర్థ్యాన్ని మరింత మెరుగుపర్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా కొత్తగా 5 ఫైర్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని, దశలవారిగా 1275 ఖాళీలను భర్తీ చేయాలని హోంమంత్రి అనిత అధికారులను ఆదేశించారు.



అధికారులతో మాట్లాడుతున్న హోంమంత్రి అనిత

**హోంమంత్రి కీలక వ్యాఖ్యలు**
- రాష్ట్రంలో కీలక ప్రాంతాల్లో 5 కొత్త ఫైర్ స్టేషన్ల ఏర్పాటు
- ఖాళీగా ఉన్న 1275 పోస్టులను దశలవారిగా భర్తీ
- పారిశ్రామిక ప్రాంతాల్లో ఇండస్ట్రీల భాగస్వామ్యంతో సహకారం



అగ్నిమాపక సేవల బలోపేతానికి కీలక నిర్ణయాలు:

2లో..

# రైతులు పీఆర్ 126, 1010 రకాలు సాగు చేయొద్దు: మంత్రి నాదెండ్ల

విజయవాడ: రైతులు వచ్చే సీజన్‌లో వరిలో పీఆర్ 126, 1010 రకాలను సాగు చేయొద్దని రైతులకు ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. సాధారణంగా నూకల శాతం 25 శాతం లోపు ఉండాలని.. ఈ 2 రకాల్లో 56 శాతానికి మించి వస్తున్నట్లు తేలిందన్నారు. దీంతో కొనుగోలులో రైతులు, మిల్లర్లకు ఇబ్బందులు వస్తున్నాయని చెప్పారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు.



2లో..

# నీట్ రద్దు..

## విద్యార్థులకు శాపంగా ఎన్టీఏ వైఫల్యం: కేటీఆర్



హైదరాబాద్: ప్రశ్నాపత్రం లీక్‌తో నీట్ పరీక్ష రద్దు కావడం కేంద్రానికి సిగ్గుచేటని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (ఖు=) విమర్శించారు. ఏన్టీఏ వైఫల్యం విద్యార్థులకు శాపంగా మారిందన్నారు. ఏకంగా వందకు పైగా ప్రశ్నలు పరీక్షకు ముందురోజే లీక్ అయ్యాయని.. కష్టపడి చదివిన విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటమాడిందని ఆక్షేపించారు. 2024లోనూ ప్రశ్నాపత్రం లీకైందన్నారు. ఎన్డీయే ప్రభుత్వ వైఫల్యం వల్లే మరోసారి అలాంటి పరిస్థితి వచ్చిందన్నారు.

# పోక్సో కేసులో కుల ప్రసక్తి ఉండదు

**చట్టం అందరికీ ఒకేలా ఉంటుంది**

**పొన్న వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమన్న పిసిసి చీఫ్**

తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ వాఖ్యలను టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఖండించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ కేసు వ్యవహారంలో మంత్రి పొన్నం చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి లేదా ప్రభుత్వానికి పొన్నం వ్యాఖ్యలతో ఎలాంటి సంబంధం లేదని తేల్చిచెప్పారు.



మంగళవారం గాంధీభవన్‌లో మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. కులసంఘం మధ్యవర్తిత్వం, వివాహం ద్వారా ఇలాంటి తీవ్రమైన కేసులను పరిష్కరించుకోవాలని పొన్నం అన్నారని తెలిపారు. పొన్నం సూచనలను కాంగ్రెస్ ఖండిస్తోందని మహేశ్ గౌడ్ వ్యాఖ్యానించారు. మైనర్ల విషయంలో చట్టపరంగా ఇబ్బందులు తప్పవని చెప్పుకొచ్చారు. పోక్సో చట్టప్రకారం నిందితులకు కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. నేర పరిశోధనలో నిందితుడి కులం లేదా సామాజిక హోదాతో సంబంధం లేదని తెలిపారు. బండి సంజయ్ ఈ కేసులో కుల రాజకీయాలను తీసుకురావడం దురదృష్టకరమని అన్నారు. ఈ కేసులో ఎవరినీ వ్యక్తిగతంగా టార్గెట్ చేయాల్సిన అవసరం కాంగ్రెస్‌కి ఏమాత్రం లేదని స్పష్టం చేశారు.

2లో..

# చమురు సంక్షోభం:

మొదటిపేజీ తరువాయి
హర్మూజ్ మూసివేత వల్ల ఏర్పడిన ఈ సంక్షోభాన్ని అధిగమించేందుకు పలు చర్యలు చేపట్టాయి. వర్క్‌ఫ్రమ్ హోమ్/ఫ్లెక్సిబుల్ వర్క్ ఫ్రమ్ హోమ్, ఏసీ టెంపరేచర్ విషయంలో పరిమితులు, ప్రయాణాలపై ఆంక్షలు, ఫ్యూయల్ రేషనింగ్ విధానాలను ఆయా దేశాలు అమలు చేస్తున్నాయి. కొన్ని దేశాలు పొదుపు పాటించాలని సూచిస్తుండగా.. మరికొన్ని దేశాలు మాత్రం కఠినంగా అమలు చేస్తున్నాయి. 13 దేశాల్లో వర్క్‌ఫ్రమ్ హోమ్ అమలవుతుండగా.. 18 దేశాలు వివిధ రూపాల్లో వాహన వినియోగంపై ఆంక్షలు చేపడుతుండడం గమనార్హం.

వర్క్‌ఫ్రమ్ హోమ్: పాకిస్థాన్‌లో 4 రోజుల పనిం 50 శాతం రిమోట్ వర్క్ విధానం అమల్లో ఉంది. ఇండోనేసియాలో శుక్రవారాల్లో వర్క్‌ఫ్రమ్ హోమ్ ఇస్తుండగా.. శ్రీలంకలో బుధవారాలు కార్యాలయాలకు సెలవు ప్రకటించారు.

ఏసీ కూలింగ్‌పై పరిమితులు: విద్యుత్‌ను ఆదా చేసేందుకు ప్రభుత్వ కార్యాలయాలు, భవనాల్లో ఏసీ కూలింగ్‌పై పరిమితులు విధించారు. బంగ్లాదేశ్, సింగపూర్‌లో 25ళీ డిగ్రీల కనీస ఉష్ణోగ్రతను పాటించాలని అక్కడి ప్రభుత్వాలు కోరుతున్నాయి. మలేసియా (24 డిగ్రీలు), శ్రీలంక (26 డిగ్రీలు), థాయ్‌లాండ్ (26డిగ్రీలు) వంటి దేశాల్లోనూ ఇదే పరిస్థితి. జోర్డాన్‌లో ప్రభుత్వ కార్యాలయాల్లో ఏసీ వినియోగంపై నిషేధం ఉంది.

ప్రయాణ ఆంక్షలు: అనేక దేశాలు ప్రభుత్వ అధికారుల విదేశీ ప్రయాణాలపై తాత్కాలిక నిషేధం విధించాయి. జోర్డాన్, పాకిస్థాన్‌లో విదేశీ ప్రయాణాలపై నిషేధం అమల్లో ఉంది. కొరియాలో ప్రభుత్వ వాహనాలకు సరి–బేసి విధానం అమలవుతోంది.

విద్యాసంస్థలు: శ్రీలంకలో బుధవారాలు సెలవు ప్రకటించగా.. పాకిస్థాన్‌లో పూర్తిగా ఆన్‌లైన్ తరగతులు నిర్వహిస్తున్నారు. బంగ్లాదేశ్‌లో యూనివర్సిటీలు మూసివేశారు. మరికొన్ని దేశాలు వారానికి కొన్ని రోజులు మాత్రమే ప్రత్యక్ష తరగతులు నిర్వహిస్తూ, మిగిలిన రోజుల్లో ఆన్‌లైన్ తరగతులకు ప్రాధాన్యం ఇస్తున్నారు.

రవాణా, ఇంధన పొదుపు: శ్రీలంక వంటి దేశాల్లో–ు= కోడ్ ఆధారిత రేషనింగ్ అమల్లో ఉంది. బంగ్లాదేశ్‌లో చమురుపై పరిమితులు ఉన్నాయి. కొరియా, మయన్మార్ వంటి దేశాల్లో వాహనాల వినియోగాన్ని తగ్గించడానికి సరి–బేసి విధానాన్ని అమలు చేస్తున్నారు. పాకిస్థాన్‌లో ఉచిత ప్రజారవాణా అమలు చేస్తున్నారు. వాహన వేగంపైనా ఆంక్షలు పెట్టారు. వాణిజ్య కేంద్రాలను సాయంత్రం 8 గంటలకు మూసివేయాలని పాక్ ప్రభుత్వం ఆదేశించింది. దీంతోపాటు పలు దేశాలు విద్యుత్ వాడకం తగ్గించాలని పౌరులకు విజ్ఞప్తి చేశాయి.

## ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం సహించం

మొదటిపేజీ తరువాయి
సమస్య తీవ్రతను గుర్తించి జిల్లా కలెక్టర్లు సరైన చర్యలు తీసుకోవాల్సిందే అని.. ప్రతి అధికారి జవాబుదారీ తనంతో వ్యవహరించాల్సిందే అని తేల్చిచెప్పారు. నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్లపై చర్యలకు ప్రభుత్వం వెనకాడదని హెచ్చరించారు. గోడౌన్స్ సమస్య ఉన్న ప్రాంతాల్లో అవసరాన్నిబట్టి తాత్కాలిక ఏర్పాట్లు చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతుబజార్లు, ఫంక్షన్ హాల్స్‌ను ఎంగేజ్ చేసి ధాన్యాన్ని తరలించాలన్నారు. వెసులుబాటు ఆధారంగా అక్కడినుంచి గోడౌన్స్‌కు తరలించేలా ప్రణాళికలుండాలని తెలిపారు. కొనుగోళ్లపై ఎప్పటికప్పుడు సీఎస్‌కు పోర్ట్ పంపించాలని సీఎం రేవంత్ రెడ్డి

# రైతులు పీఆర్ 126, 1010

## రకాలు సాగు చేయొద్దు: మంత్రి నాదెండ్ల

మొదటిపేజీ తరువాయి
కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో రైతులకు అన్ని విధాలుగా మేలు జరుగుతోందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. వైకాపా హయాంలో వ్యవస్థల నిర్వీర్యంతో సాగుదారులు పడిన కష్టాలను గుర్తించి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అనేక విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. ప్రస్తుత రబీ సీజన్‌లో ధాన్యం సేకరణ ప్రక్రియ వేగంగా సాగుతోందని గణాంకాలతో సహా వివరించారు. వైకాపా ప్రభుత్వంతో పోలిస్తే ఈసారి 57 శాతం అదనంగా, గత ఏడాదితో పోలిస్తే 18 శాతం అదనంగా ధాన్యం సేకరించామన్నారు. ఇప్పటివరకు 19.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని మంత్రి తెలిపారు. ఖరీఫ్‌లో 48,700 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.11,550 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని మంత్రి వివరించారు.

పెట్రోల్, డీజిల్ కొరత లేకుండా చూస్తున్నాం

రాష్ట్రంలో ఇంధన సరఫరాపై ప్రభుత్వం నిరంతరం సమీక్ష నిర్వహిస్తోందని మంత్రి తెలిపారు. ఎల్పీజీ గ్యాస్ డెలివరీ సమయాన్ని వారానికి కాకుండా నాలుగు రోజులకు తగ్గించాలని చమురు కంపెనీలను ఆదేశించామన్నారు. రోజుకు 1.83 లక్షల డెలివరీలు జరుగుతున్నాయన్నారు. వాణిజ్య సిలిండర్ల ధర పెరిగినందున వీటిని మళ్లించేందుకు ప్రయత్నించిన ఏడు ఏజెన్సీలపై చర్యలు తీసుకున్నామని.. నిఘాను కట్టుదిట్టం చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా పెట్రోల్, డీజిల్ కొరత ఉండకుండా చూస్తున్నామన్నారు.

# కొత్తగా 5 ఫైర్ స్టేషన్ల ఏర్పాటు

మొదటిపేజీ తరువాయి
కొత్తగా ప్రతిపాదించిన 5 ఫైర్‌స్టేషన్ల ఏర్పాటును వేగవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత సూచించారు. విశాఖపట్నం పశ్చిమ పారిశ్రామిక ప్రాంతాల్లో ఇండస్ట్రీల భాగస్వామ్యంతో ఫైర్‌స్టేషన్లను ప్రతిపాదించినట్లు తెలిపారు. అగ్నిమాపక శాఖలో 1,275 ఖాళీలను దశల వారీగా భర్తీ చేయాలని ఆదేశించారు. అగ్నిమాపక శాఖ పనితీరుపై అనిత సచివాలయంలో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఫైర్‌స్టేషన్లు లేని 22 నియోజకవర్గాల పరిస్థితిపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడారు. జాబ్ క్యాలెండర్‌లో ఉన్న 305 పోస్టుల నియామక పక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. ఫైర్ సిబ్బంది స్పందన సమయాన్ని 30 నిమిషాల నుంచి 15 నిమిషాలకు తగ్గించాలని మార్గనిర్దేశం చేశారు. పరిశ్రమల సహకారంతో ఫైర్ అవుట్‌పోస్టుల ఏర్పాటును పరిశీలించాలని హోంమంత్రి అనిత సూచించారు. ఫైర్ టెండర్ల వినియోగంపై ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలని ఆదేశించారు. సెజ్ ప్రాంతాల్లో సమష్టి స్టేషన్ల ఏర్పాటుపై దృష్టిసారించాలని పేర్కొన్నారు. పరిశ్రమల్లో ఫైర్‌సేఫ్టీ అధికారుల నియామకం తప్పనిసరిగా చేయాలని స్పష్టం చేశారు. లైసెన్స్ పొడిగింపులక్కు÷ర్‌సేఫ్టీ సర్టిఫికెట్లు తప్పనిసరి చేయాలని సూచించారు. అడవిలో అగ్నిప్రమాదాల నియంత్రణలో డ్రోన్ల వినియోగంపై దృష్టిసారించాలని ఆదేశించారు. వ్యర్థాలపై సరైన వర్గీకరణ లేకపోవడంతో అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలలు, ఆస్పత్రులు, అపార్ట్‌మెంట్లల్లో÷ర్‌సేఫ్టీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని దిశానిర్దేశర చేశారు. 'ఆపద మిత్ర' తరహాలో యువతకు స్వచ్ఛంద సేవా శిక్షణను విస్తరించాలని సూచించారు. సింగపూర్, స్విట్జర్లాండ్ విపత్తు నిర్వహణ విధానాలపై అధ్యయనం చేయాలని మార్గనిర్దేశర చేశారు.

# జూన్ 2న ఇందిరమ్మ ఇళ్ల రెండోవిడుత పంపిణీ

మొదటిపేజీ తరువాయి
రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2న ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత పంపిణీ ప్రారంభించనున్నట్లు తెలంగాణ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని ఆదిలాబాద్‌లో ప్రారంభిస్తామని చెప్పారు. మంగళవారం గృహనిర్మాణశాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల విధివిధానాలను ఈనెల 21న జరిగే మంత్రివర్గ సమావేశంలో ఖరారు చేస్తామని పొంగులేటి చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం స్థలాలు గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు ఇచ్చేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. హైదరాబాద్‌లో స్థలాలు ఉన్నవారికి ఈ నెలాఖరులోపు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు. ప్రభుత్వ భూముల అన్యాక్రాంతంపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. రాష్ట్రంలో పేదల సొంత ఇంటి కలను సాకారం చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొలిక్కి వచ్చిన నేపథ్యంలో సీఎం రేవంత్ సూచన మేరకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2 వ తేదీన ఆదిలాబాద్ జిల్లాలో రెండో విడతను లాంఛనంగా ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఇందుకు సంబంధించిన విధివిధానాలపై ఈ నెల 21 వ తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు చెందిన ఇన్ ఛార్జి మంత్రులు, జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు, హౌసింగ్, రెవెన్యూ, ఫారెస్టు అధికారులతో మంత్రి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాల్లో శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్, రంగారెడ్డి జిల్లా ఇన్ ఛార్జి మంత్రి శ్రీధర్ బాబు, హైదరాబాద్ ఇన్ ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి మహ్మద్ అజారుద్దీన్, శాసన మండలిలో చీఫ్ విప్ మహేందర్ రెడ్డి తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం దూరదృష్టి లేకుండా హైదరాబాద్ నగరానికి దూరంగా డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించడం వల్ల జరిగిన నష్టం కళ్లముందే కనిపిస్తున్నదన్నారు. అటువంటి తప్పు పునరావృత్తం కాకుండా పేదలు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాలకు 5 నుంచి 8 కిలోమీటర్ల పరిధిలోనే ఇందిరమ్మ ఇండ్లను నిర్మించే విధంగా నియోజకవర్గాన్ని యూనిట్ గా తీసుకుని స్థలాలను గుర్తించి తగిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆనాటి ప్రభుత్వం నగరానికి 20 నుంచి 30 కిలోమీటర్ల దూరంలో 2 బిహెచ్ కె ఇండ్లను నిర్మించి హైదరాబాద్ నగరంలో నివసిస్తున్న వారికి కేటాయించడం వల్ల తమ జీవనోపాధికి ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశ్యంతో ఇండ్లు తీసుకున్న లబ్దిదారులు అక్కడ నివసించడానికి సంసిద్ధతం వ్యక్తం చేయడం లేదని క్షేత్ర స్థాయి పరిశీలనల్లో స్పష్టమైందన్నారు. ఈ అంశాన్ని ప్రధానంగా దృష్టిలో ఉంచుకుని ఏ నియోజకవర్గానికి సంబంధించి ఆ నియోజకవర్గంలోనే ప్రభుత్వ స్థలాలు, మురికివాడలు, భూదాన్, గతంలో వివిధ పథకాల కింద నిర్మించిన ఇళ్లు శిధిలావస్థలో ఉన్న ప్రాంతాలను గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన

ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఈ విషయంలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యులను చేయాలని అధికారులను ఆదేశించారు. 2 బిహెచ్ కె ఇండ్లకు లబ్దిదారులను కేటాయించడానికి




మొదటిపేజీ తరువాయి
రాప్తాడు మండలం ఎర్రగుంట అంగన్‌వాడీ కేంద్రంలో జరుగుతున్న పౌష్టికాహారం పక్కదారి పట్టే వ్యవహారం ఇప్పుడు జిల్లాలో సంచలనంగా మారింది. చిన్నారుల నోరు కొట్టి, గర్భిణుల పౌష్టికాహారాన్ని అమ్ముకుంటున్న టీచర్ జి. సులోచన రెడ్డి వెనుక సిడిపిఓ (CDPO) అండదండలు పుష్కలంగా ఉన్నాయనే బలమైన అనుమానాలను గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు.

### ఫైళ్ల పేరుతో కాలయాపన -- ఒకరిపై ఒకరు సాకులు!

ఈ అక్రమాలపై గ్రామస్తులు ఆధారాలతో సహా ఫిర్యాదు చేసినా, విచారణ జరపడంలో అధికారులు అనుసరిస్తున్న తీరు విడ్డూరంగా ఉంది. బాధితులు విచారణ స్థితి గురించి అధికారులను నిలదీస్తే.. "ఫైల్ సిడిపిఓ ఆఫీస్‌లో ఉంది" అని కొందరు, కాదు "పిడి (Project Director) ఆఫీస్‌లో పెండింగ్‌లో ఉంది" అని మరికొందరు పొంతన లేని సమాధానాలు చెబుతూ కాలయాపన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇలా అధికారులు బాధ్యతారాహిత్యంగా ఒకరిపై ఒకరు నెపం నెట్టుకుంటూ అక్రమార్కులకు రక్షణ కవచంలా మారుతున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### సిడిపిఓ పాత్రపై వెల్లువెత్తుతున్న ఆరోపణలు:

క్షేత్రస్థాయిలో జరుగుతున్న అక్రమాలను పర్యవేక్షించాల్సిన సిడిపిఓ, టీచర్ ఇచ్చే నెలవారీ 'మామూళ్ల'కు లొంగిపోయి కళ్లు మూసుకున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

ఫిర్యాదుల బుట్టదాఖలు: గతంలో ఈ వ్యవహారంపై 'జన సముద్రం' న్యూస్‌లో వార్తలు వచ్చినా, బాధితులు నేరుగా ఫిర్యాదు చేసినా సిడిపిఓ కార్యాలయం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం ఆమె పాత్రపై అనుమానాలను బలపరుస్తోంది.

నిందితులకు వత్తాసు: అక్రమాలను ప్రశ్నిస్తున్న వారిని టీచర్ భర్త బెదిరిస్తుంటే, బాధితులకు అండగా ఉండాల్సిన అధికారులు సైతం టీచర్‌కే వత్తాసు పలుకుతుండటం గమనార్హం.

### నిధుల మళ్లింపులో వ్యవస్థాగత లోపం?

కేవలం టీచర్ ఒక్కరే ఇంత పెద్ద ఎత్తున పాలు, కోడిగుడ్లు, బాలామృతం పక్కదారి పట్టించడం అసాధ్యమని, దీని వెనుక పైస్థాయి అధికారుల ప్రమేయం తప్పనిసరిగా ఉంటుందని బాధితులు వాపోతున్నారు. నకిలీ పేర్లతో రికార్డులు సృష్టించడం, స్కూలుకు వెళ్లే పిల్లల పేర్లను అంగన్‌వాడీలో చూపించడం వంటివి అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే జరుగుతున్నాయని స్పష్టమవుతోంది.

### గ్రామస్థుల హెచ్చరిక:

"అవినీతి టీచర్‌ను కాపాడుతున్న అధికారుల తీరుపై మేము జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం. అధికారుల చుట్టూ తిరిగినా 'ఫైల్ అక్కడ ఉంది, ఇక్కడ ఉంది' అని సాకులు చెబుతున్నారు తప్ప న్యాయం చేయడం లేదు. చిన్నారుల భవిష్యత్తుతో ఆడుకునే వారిపై చర్యలు తీసుకునే వరకు మా పోరాటం ఆగదు."

అక్రమార్కులపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులే వారికి సహకరిస్తే సామాన్యులకు న్యాయం ఎక్కడ దక్కుతుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఈ 'ఫైల్ డ్రామా'కు ముగింపు పలికి, సిడిపిఓ పాత్రపై సమగ్ర విచారణ జరపాలని ఎర్రగుంట గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

(గమనిక: ఈ ఆరోపణలపై అధికారుల వివరణ కోరగా వారు అందుబాటులోకి రాలేదు / స్పందించడానికి నిరాకరించారు).

# తేమ పేరుతో కొనుగోళ్లలో జాప్యం సరికాదు

**---మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి**

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**

బీబీనగర్ మండల పరిధిలోని కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి.ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెస్తే తేమ పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ధ్వజమెత్తారు.మంగళవారం రోజున మండలలోని వివిధ గ్రామంలో ముద్దంపల్లి,పెద్ద పలుగు తండా,చిన్నరావులపల్లి,బ్రాహ్మణపల్లి కొనుగోలు కేంద్రంలో నిలిచిన ధాన్యం కొనుగోళ్లను ఆయన బిఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు.ఈసందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు 25 రోజుల క్రితం తెచ్చిన ధాన్యానికి కొర్రీలు పెడుతూ కొనుగోలు



చేయకపోవడం సరికాదన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల కంట కన్నీరు పెట్టిస్తోందన్నారు.ధాన్యం కొనుగోళ్ల విషయంలో తీవ్రమైన జాప్యం చేస్తుండడంతోపాటు తరుగు పేరిట మోసం చేస్తున్న వారిని నియంత్రించడం లేదన్నారు.కేసీఆర్ హయాంలో వ్యవసాయం పండగలా ఉండగా,నేడు కాంగ్రెస్ పాలనలో దండగలాగా మార్చారన్నారు.ప్రైవేట్ వ్యాపారులకు రైతులను తాకట్టు పెడుతున్న ప్రభుత్వం క్వింటా ధాన్యానికి రూ.500 నుంచి రూ.600 వరకు నష్టం కలిగిస్తోందని చెప్పారు.ధాన్యం కొనుగోళ్ల విషయమై అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదని తెలిపారు.ధాన్యం కొనుగోళ్లను వెంటనే చేపట్టి రైతుల ఇబ్బందులు తొలగించాలన్నారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తగిన వసతుల్లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.వేసవిని దృష్టిలో ఉంచుకుని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక వసతులు కల్పించి,ధాన్యం కొనుగోళ్లలో జాప్యాన్ని నివారించాలన్నారు.కొనుగోళ్లలో జాప్యం చేసి,రైతులను ఇబ్బందులు పెడితే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎరకల సుధాకర్ గౌడ్,మాజీ మండల రైతుబంధు సమితి అధ్యక్షులు బొక్క జైపాల్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాదె కవిత నరేందర్ రెడ్డి,ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాసులు,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి కొంతం లింగయ్య గౌడ్,నాయకులు తూర్పునూరి శేఖర్ గౌడ్,వివిధ గ్రామ సర్పంచులు,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,విద్యార్థి,యువజన నాయకులు,రైతులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ బండ మారుతి నగర్ లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు పట్వారి శశిధర్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మే 13**

కూకట్పల్లి ఆల్విన్ కాలనీ 124 డివిజన్ ఎల్లమ్మబండలో మారుతీ నగర్ కాలనీ అభివృద్ధిలో భాగంగా నిర్మించిన మారుతీ నగర్ కాలనీ కమాన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మరియు మంగళవారం రోజున శ్రీ ఆంజనేయ స్వామి జన్మోత్సవం సందర్భంగా హనుమాన్ జయంతి వేడుకలను కమిటీ సభ్యులు మరియు కాలనీవాసులు అందరూ కలిసి భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ వేడుకలకు "ఆల్విన్ కాలనీ 124 డివిజన్ సీనియర్ నాయకులు పట్వారీ శశిధర్ ని ముఖ్యఅతిధిగా ఆహ్వానించటం జరిగింది. వారి ఆహ్వానంమేరకు మారుతీ నగర్ కాలనీ కమాన్ ప్రారంభించి, జయంతి వేడుకలో పాల్గొని హనుమంతుడి చిత్ర పటానికి పూల మాల వేసి" కొబ్బరికాయ కొట్టి భగవంతుడిని ప్రార్థించరు.ఈ సందర్భంగా పట్వారీ శశిధర్ మాట్లాడుతూ ధైర్యం, భక్తి, సేవాభావానికి ప్రతీక అయిన హనుమంతుడు ప్రజలకు స్ఫూర్తిదాయకుడని పేర్కొన్నారు.హనుమాన్ జయంతి సందర్భంగా డివిజన్ ప్రజలకు శాంతి, సౌభాగ్యం, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ



శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శేఖర్, క్రాంతి, ఓ.శ్రీను, రమేష్, వి.శ్రీను, రాజకుమార్ మరియు మహిళలు, కాలనీవాసులు, యువకులు టీం పట్వారీ తదితరులు పాల్గొన్నారు.

# భూ పంపిణీ నిషేధం ఎత్తివేయాలి






అధ్యక్షురాలు నోముల జ్యోతి



కార్యదర్శి పల్లెర్ల అంజయ్య

**ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్నా పేదలకు పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలి**

**---వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి**

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఐదు మండలాల్లో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధం ఎత్తివేసి ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటూ పేదలందరికీ పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం రోజున భువనగిరిలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం భువనగిరి మండల మహాసభలో ముఖ్య అతిథులుగా యాదగిరి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు భూమి లేని పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12 వేల రూపాయలు ఇస్తానని రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.అందరికీ ఇందిరమ్మను అని చెప్పి కొందరికి ఇచ్చారని,ఇప్పటికైనా ఇళ్ల స్థలాలు లేని పేదలందరికీ ఇంటి స్థలం ఇచ్చి అందరికీ ఇండ్లు నిర్మాణం చేసి ఇవ్వాలని డిమాండ్ చేసినారు.గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కూలీలకు కుటుంబ పోషణ కోసం కీలకంగా ఉపయోగపడుతున్న ఉపాధి హామీ పథకాన్ని కూడా ఎత్తివేయాలని కుట్ర మోడీ ప్రభుత్వం చేస్తుందని,ఈ కుట్రలను గ్రామీణ వ్యవసాయ కూలీలు తిప్పి కొట్టాలని,ఈ నెల 15న దేశవ్యాప్తంగా ఉపాధి హామీ రక్షణ కోసం నిర్వహిస్తున్న గ్రామీణ సమ్మెలో ఉపాధి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం 15 మందితో నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా నోముల జ్యోతి,కార్యదర్శిగా పల్లెర్ల అంజయ్య,ఉపాధ్యక్షులుగా కొండపురం యాదగిరి,మాణిక్యం,సహాయ కార్యదర్శులుగా కూకుట్ల చొక్కాకుమారి,నరాల చంద్రయ్య,బొల్లెపల్లి కిషన్ మిగతా 8 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ముత్యాలు,బోడ ఆంజనేయులు,రవి,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ దీవెనలతో మేడ్చల్ ప్రజలకు సుఖశాంతులు కలగాలి-వైయస్సార్





**జనసముద్రం న్యూస్ / మేడ్చల్ నియోజకవర్గం ప్రతినిధి:**

మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి డివిజన్‌లో హనుమాన్ జన్మోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీశ్రీశ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి ఆభరణమాల సమర్పణ,హనుమాన్ శోభాయాత్ర కార్యక్రమాలను శ్రీ కార్యసిద్ధి గణపతి దేవాలయం నిర్వహకులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొంపల్లి మోహన్ రెడ్డి,ఏనుగు సుదర్శన్ రెడ్డి,బండారు పవన్ రెడ్డి పాల్గొన్నారు.పర్వతాపూర్ గోశాల వద్ద బైక్ ర్యాలీని ఏనుగు సుదర్శన్ రెడ్డి పవన్ రెడ్డితో కలిసి జెండా ఊపి ప్రారంభించి,యువతతో కలిసి ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు.అనంతరం శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయానికి చేరుకుని స్వామివారికి ఆభరణాలు సమర్పించి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,"మేడ్చల్ నియోజకవర్గ ప్రజలపై ఆ బజరంగబలి కృప ఎల్లప్పుడూ ఉండాలని,ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ,సుఖశాంతులతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా స్వామివారిని ప్రార్థించాము" అని తెలిపారు.హనుమాన్ జన్మోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో,యువత ఉత్సాహంతో,ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జైపాల్ రెడ్డి,రాష్ట్ర నాయకులు రామ్ యాదవ్,డివిజన్ ప్రధాన కార్యదర్శి స్వరూప్,సీనియర్ నాయకులు చంద్రశేఖర్ గుప్తా,శ్రీకాంత్ రెడ్డి,ఉజ్వల్,మల్లారెడ్డి,డివిజన్ కార్యదర్శి స్వప్న,గీతా రామ్,రామ్ చందర్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మోదీ వ్యాఖ్యలు తెలంగాణ ప్రజలను అవమానించేవి : శనిగరపు వెంకటేష్

**బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలకు ప్రజలే తీర్పు చెబుతారు**

**ఎల్కతుర్తి, మే 12: (జనసముద్రం)**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్ర రాజధానికి రావడం సంతోషకరమని, అయితే తెలంగాణ ప్రజల సంక్షేమం, అభివృద్ధిపై స్పష్టమైన హామీలు ఇవ్వకుండా చేసిన వ్యాఖ్యలు ఆశ్చర్యానికి గురిచేశాయని హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన శనిగరపు వెంకటేష్ విమర్శించారు.ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ, తెలంగాణకు కేంద్ర బడ్జెట్‌లో తగిన ఆర్థిక వనరులు



కేటాయించకుండా మోసం చేస్తున్నారని ఆరోపించారు.దేశ అభివృద్ధిలో తెలంగాణకు కీలక పాత్ర ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని నిర్లక్ష్యం చేస్తోందన్నారు.పెట్రోలు, డీజిల్, వంటనూనె వినియోగంపై ప్రధానమంత్రి చేసిన వ్యాఖ్యలు ప్రజలను అవమానించేలా ఉన్నాయని విమర్శించారు.ఒకవైపు బీజేపీ ప్రభుత్వం నీతిమంతమైన పాలన అందిస్తోందని చెప్పుకుంటూ, మరోవైపు భారీ కాన్వాయ్‌లు, బైక్ ర్యాలీలు నిర్వహించడం విరుద్ధ చర్యలని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు ప్రజలకు భరోసా కల్పిస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వం కూడా రాష్ట్ర అభివృద్ధికి అనుగుణంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేదంటే తెలంగాణ ప్రజల వ్యతిరేక విధానాలకు రానున్న రోజుల్లో ప్రజల తీర్పుతో బీజేపీ మరియు ఆ పార్టీ ఎంపీలు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# పోతేపల్లి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ పై సర్పంచ్ ఫిర్యాదు

**వెల్దండ,మే,13(జనసముద్రం న్యూస్)**

మండలం పరిధిలో పోతేపల్లి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ పై పోతేపల్లి గ్రామ సర్పంచ్ తగ్గుళ్ళ కొండల్ యాదవ్ వెల్దండ సబ్ పోస్ట్ మాస్టర్ వెంకటేశ్వర్లుకు మంగళవారం ఫిర్యాదు అందజేశారు.పోతేపల్లి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ వావిళ్ళ కిరణ్ కుమార్ యాదవ్ నిబంధనలను అధికమించి, పోస్ట్ ఆఫీస్ లో వచ్చినటువంటి లెటర్లను ముందస్తుగానే ఓపెన్ చేసి చూస్తున్నారని, సకాలంలో ఉత్తరాలు అందివ్వకుండా జాప్యం చేస్తూ నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలోని ఐదు గ్రామాలకు ఉత్తరాలు సకాలంలో అందించకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. మండల స్థాయి అధికారులు



స్పందించకుంటే,వనపర్తి డివిజన్ పోస్ట్ ఆఫీస్ వరకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి కాల్ మీ గా చట్టాలని ఇంప్లిమెంట్ చేయాలి

**ప్రతి మంగళవారంపూలమాల యొక్క కార్యక్రమాన్ని**

**జన సముద్రం న్యూస్ సికింద్రాబాద్ 11 మే**

టీజీఎస్ ఆర్టీసీ రాణిగంజ్ డిపోలో గల నవభారత నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత దేశ కార్మికుల తలరాతను మార్చిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి ఎస్సీ,ఎస్టీ, వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం రోజున



జ్ఞాన పూలమాల యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది బహుజన కార్మికులు ఏకమై కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరుగుతుంది254వారం పూలమాలము ఇప్పిచ్చినవారు వై కృష్ణ డ్రైవర్ డి రామచంద్ర కే రమేష్ జీవన్ శ్రామిక్ కే రవీందర్, మేకల రాజేందర్ సుద్దాల సురేష్ ఎం గోపి మరియు వెయ్యడం జరిగినది వారం వారం ప్రతి ఒక్కరికి అవకాశం ఇవ్వడం జరుగుతుంది ప్రతి ఒక్కరు జ్ఞాన పూలమాల వేయవచ్చును జై భీమ్ జై జై భీమ్ మా తలరాతలు మార్చిన మహనీయునికి పూలమాల వేస్తూ నివాళులు అర్పించిన కార్మికులు

# పవనపుత్ర హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు



**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మే 13**

కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని పలు హనుమాన్ ఆలయాలను దర్శించుకుని రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు సందర్శించారు. ఈ సందర్భంగా రామభక్త హనుమాన్ స్వామివారి దివ్యదర్శనం చేసుకొని ఆలయాలలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.అలాగే ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కి ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, హనుమంతుడు భక్తి, శక్తి, సేవా భావానికి ప్రతీక అని పేర్కొన్నారు. శ్రీరాముడిపై హనుమంతుడికి ఉన్న అచంచల భక్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు. యువత ధర్మ పరిరక్షణ, దేశభక్తి, సేవా తత్వంతో ముందుకు సాగాలని సూచించారు. హనుమాన్ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని శ్రీ ఆంజనేయ స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.

# అరుణ్ ఉన్నత చదువులకు బీర్ల పౌండేషన్ ఆర్థిక సహాయం

**ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హామీ**



**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**

యాదగిరిగుట్ట మండలం కేంద్రంలోని శ్రీ గౌతమ్ హై స్కూల్ నిరుపేద విద్యార్థి కొంపల్లి అరుణ్ కుమార్ ఉన్నత చదువులకు బీర్ల పౌండేషన్ ఆర్థిక సహాయం అందిస్తుందని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే మంగళవారం నాడు హామీ ఇచ్చారు.అరుణ్ కుమార్ ఎస్ఎస్సి పరీక్షల్లో 600 మార్కులకు గాను 563 సాధించి టాపర్ గా నిలిచారు.నిరుపేద విద్యార్థి ఇంటర్ చదువులకు ఆర్థిక సహాయం కోరుతూ శ్రీ గౌతమ్ హై స్కూల్ కరస్పాండెంట్ మిర్యాల దుర్గా ప్రసాద్,విద్యార్థి తల్లి ఝాన్సీ ఎమ్మెల్యేను తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేయడంతో విద్యార్థి అరుణ్ కుమార్ ను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి అభినందించి,ఇంటర్ చదువులకు ఆర్థికంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

# హనుమాన్ జయంతి సందర్భంగా భద్రాదికి పోటెత్తిన హనుమాన్ భక్తులు.

**జన సముద్రం న్యూస్ మే 12 జిల్లా స్టాపర్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

మే 12 మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా వేలాదిమంది హనుమాన్ దీక్షపరులు దివ్య క్షేత్రం భద్రాచలం చేరుకున్నారు. మండల దినాలుగా హనుమాన్ దీక్షలు చేపట్టిన భక్తులు హనుమజ్జయంతి సందర్భంగా దివ్య క్షేత్రం భద్రాద్రిలో దీక్షా విరమణలు చేశారు. శిరస్సుపై ఇరుముడులు ధరించి వచ్చిన వేలాదిమంది హనుమాన్ దీక్షాదారులు పుణ్య గోదావరిలో స్నానాలు ఆచరించి, అనంతరం మాలావిరమణలు చేశారు. రామాలయం, అభయాంజనేయ స్వామి దేవాలయం, అయ్యప్ప





స్వామి దేవాలయం, స్నాన ఘట్టాల వద్ద ఉన్న ఆంజనేయ స్వామి, వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయాలలో హనుమాన్ దీక్షాపరులు మాలావిరమణ పూజలుఆచరించారు. అధిక శాతం భక్తులు పుణ్య గోదావరి నదిలో మాలావిరమనలు చేసుకున్నారు. అనంతరం కళ్యాణ కట్ట లో తలనీలాలు సమర్పించి, శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనం చేసుకున్నారు.

# ప్రభుత్వ నిబంధనల ప్రకారం వరి, మొక్కజొన్న, కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి,

**•తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 12, 2026: తెలంగాణ** రాష్ట్రంలోని రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర మంత్రులు వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్, ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ధనసరి అనసూయ (సీతక్క), తుమ్మల నాగేశ్వర్ రావు, ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ప్రభుత్వ నిర్దేశిత విధానాల ప్రకారం సజావుగా నిర్వహించాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ధాన్యం రవాణాలో జాప్యం లేకుండా చూడాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో గోనె సంచులు, టార్పాలిన్లు, క్లీనింగ్ మెషీన్లు, ఇతర అవసరమైన పరికరాలు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. హమాలీల సమస్యలు రాష్ట్రంలో ఎక్కడ తలెత్తకుండా గుత్తేదారులు ప్రభుత్వ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని, నిర్లక్ష్యం వహించిన పక్షంలో క్రిమినల్ కేసులు



నమోదు చేయాలని తెలిపారు. జిల్లాలలో లక్ష్యాలకు అనుగుణంగా ధాన్యం కొనుగోళ్ళు పూర్తి చేయాలని, సమస్యలు ఉన్న కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల వద్ద గ్రామ స్థాయి అధికారులను ప్రత్యేకంగా నియమించాలని తెలిపారు. ప్రతి జిల్లాలో కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారులను నియమించి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గోదాములు అందుబాటులో లేని ప్రాంతాలలో తాత్కాలికంగా ఫంక్షన్ హాళ్లు, కమ్యూనిటీ హాళ్లు, రైతు బజార్లు వంటి ప్రదేశాల్లో ధాన్యాన్ని నిల్వ ఉంచే ఏర్పాట్లు చేయాలని తెలిపారు. లారీలు అందుబాటులో లేని చోట ట్రాక్టర్లు, ఇతర రవాణా వాహనాలను వినియోగించి ధాన్యం రవాణా చేయాలని తెలిపారు. వాతావరణ పరిస్థితులను నిరంతరం పరిశీలిస్తూ రైతులకు తగిన సూచనలు అందించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ప్రతికూల వార్తలు వెలువడిన సందర్భంలో వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్ల పేరుతో వెంటనే రిజాయిండర్లు విడుదల చేయాలని సూచించారు. వరిధాన్యం కొనుగోలు తప్పనిసరిగా కొనుగోలు కేంద్రాల ద్వారానే జరగాలని, నేరుగా మిల్లులకు తరలించే చర్యలు చేపట్టవద్దని మిల్లర్లకు వివరించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద టోకెన్ వ్యవస్థ, రసీదు విధానం ప్రభుత్వ నిర్దేశిత విధానాల ప్రకారం అమలు చేయాలని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, జిల్లా పౌర



సరఫరా అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా సహకార అధికారి సత్యనారాయణ లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి జాప్యం లేకుండా ప్రతిరోజూ నివేదికలు పంపించాలని, క్షేత్రస్థాయిలో పర్యటనలు నిర్వహిస్తూ కొనుగోళ్లు సజావుగా కొనసాగేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా కొనుగోలు చేసిన వెంటనే కేటాయించిన ప్రకారంగా గోదాములు, రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, లారీలతో పాటు ట్రాక్టర్ల ద్వారా ధాన్యం తరలించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని, ప్రభుత్వ నిర్దేశిత విధానాలను అవలంబించాలని తెలిపారు. లారీలు, హమాలీ కొరత లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయిలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 12, 2026:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీలో పారిశుధ్య నిర్వహణ ప్రక్రియను డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మెర సతీష్, మండల తహసిల్దార్ కృష్ణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహేందర్ లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు కార్యాచరణలో పారిశుద్ధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని తెలిపారు. గ్రామస్థాయిలో పరిశుభ్రతపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం



జరుగుతుందని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలు, నివాస ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలో. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా చేపట్టిన ఇండ్ల నిర్మాణ పనులకు పురోగతిని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామంలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జూన్ 2వ తేదీ వరకు పూర్తి చేసే విధంగా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలిపారు. గ్రామపంచాయతీలో పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన పనులను



పరిశీలించారు. వేసవి తీవ్ర ఉష్ణోగ్రత దృష్ట్యా పని ప్రదేశంలో ఉపాధి కూలీలకు త్రాగునీరు, నీడ, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. అనంతరం రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి వేదాల శ్రీనివాస్, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్, సర్పంచ్ మల్లమ్మ, వార్డ్ సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభల సందర్భంగా నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయండి

**---కొండమడుగు నర్సింహ్మా పిలుపు**

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:** రామన్నపేట మండల కేంద్రంలో ఈనెల 18,19 తేదీలలో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 3వ మహాసభల సందర్భంగా 18వ తేదీన సాయంత్రం 5 గంటలకు నిర్వహిస్తున్న బహిరంగలో వ్యవసాయ కూలీలు,ఉపాధి హామీ కార్మికులు,పేదలు,కౌలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు.మంగళవారం రోజున బీబీనగర్ మండల కేంద్రంలోని కూలీ వాడలో జిల్లా మహాసభల " కరపత్రం " ను ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అనేక కూలీ,భూమి,ఉపాధి,సంక్షేమం,విద్య,వైద్యం,కూలీ పేటలో అభివృద్ధిపై నిరంతర ఉద్యమాలు నిర్వహిస్తూ వ్యవసాయ కూలీలకు అండగా సంఘం నిలిచిందని తెలిపారు.నాటి వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం మొదలుకొని నేటివరకు భూమిలేని ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ భూములను పంచాలని కోరుతూ అనేక ఉద్యమాలు నిర్వహించి భూములలో



జండాలు పాతి లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర వ్యవసాయ కార్మిక సంఘానికి ఉన్నదని తెలిపారు.గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకురావడంలో కూడా సంఘం కీలక పాత్ర పోషించిందని తెలిపారు.కానీ మోడీ బిజెపి ప్రభుత్వం పోరాడి సాధించుకున్న ఉపాధి హామీని రద్దు చేయడానికి అనేక కుట్రలు చేస్తుందని,ఆ కుట్రలను నిరంతరం కూలీలను సమీకరించి తిప్పి కొడుతుందని అన్నారు.గత మూడు సంవత్సరాల నుండి జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పోరాటాలను, ఉద్యమాలను ఈ మహాసభల సందర్భంగా సమీక్షించుకొని రానున్న కాలంలో వ్యవసాయ కార్మికుల,పేదల హక్కుల కోసం,వారి సంక్షేమం కోసం చేపట్టబోయే ఉద్యమాలను రూపొందిస్తామని తెలిపారు.ఈ మహాసభల సందర్భంగా 18 వ తేదీన సాయంత్రం 5 గంటలకు రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్లో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్,మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు,తెలంగాణ వ్యవసాయ కార్మిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు,ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి జహంగీర్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి పాల్గొని ప్రసంగిస్తారని బహిరంగ సభలో వివరకాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని,19న నిర్వహించే ప్రతినిధుల మహాసభలో వ్యవసాయ కార్మిక సంఘం అన్ని మండలాలకు సంబంధించిన నాయకత్వం పాల్గొనాలని నర్సింహ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కొలిచెలిమి ప్రసన్న,కార్యదర్శి గాడి శ్రీనివాస్,మండల నాయకులు బండారు శ్రీరాములు,గ్రామ నాయకులు,వ్యవసాయ కార్మికులు సాకలి మంజుల,కుమారి,పేరబోయిన బాల్ నర్సింహ,కొలిచెలిమి గండయ్య,సాకలి శివ,బాలరాజు,ధ్రువచంద్ర,ఈశ్వర్,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు చేసిన ధాన్యం దెబ్బతినకుండా గోదాములలో నిల్వ,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 12, 2026:** అకాల వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం దెబ్బతినకుండా జిల్లాలో గుర్తించిన గోదాములను నిల్వ చేయడం జరుగుతుందని మంచిర్యాల, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూరు మండల కేంద్రంలో గల మార్కెట్ యార్డు గోదామును జిల్లా సహకార అధికారి సత్యనారాయణ, ఉపతహసిల్దార్ సనత్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో అకాల వర్షాల కారణంగా ధాన్యం దెబ్బతినకుండా జిల్లాలో గుర్తించిన గోదాములలో నిల్వ చేసి కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన లారీల నుండి ధాన్యాన్ని



త్వరగా దిగుమతి చేసుకోవాలని తెలిపారు. అనంతరం చెన్నూర్ మండలం ఆస్నాద్, ఒత్కులపల్లె గ్రామాలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సందర్శించి, కోటపల్లి మండలం దేవులవాడ, లక్ష్మీపూర్ గ్రామాలలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను జిల్లా సహకార అధికారి సత్యనారాయణ, కోటపల్లి మండల తహసిల్దార్ రాఘవేంద్ర లతో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు నగదు చెల్లింపు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని, కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చే వరి ధాన్యం తప్పనిసరిగా నిబంధనల ప్రకారం శుభ్రపరచి, నాణ్యత



ప్రమాణాలు పాటించేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి అంతరాయాలు రాకుండా, హమాలి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలును పారదర్శకంగా చేపట్టి సమయానికి పూర్తి చేయాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని ట్రాక్టర్ల ద్వారా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ఈసారి అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. అకాల వర్షానికి తడిచిన ధాన్యాన్ని త్వరగా ఆరబెట్టి నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చినట్లయితే కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలో పాల్గొన్న ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**



బీబీనగర్ మండల కేంద్రంలోని పడమటిసోమారం రోడ్ లో హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ సుందర బాలాంజనేయ స్వామి దేవాలయంలో,ఈస్ట్ సిటీలో అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న ఆర్యవైశ్య యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్.ఈ వేడుకలో మాజీ ఎంపీటీసీ టంటం భార్గవ్,నాయకులు దేవరకొండ శ్రీనివాస్,లోకదాస్ ఉప్పలయ్య,టంటం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకిర్యాలలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:** బీబీనగర్ మండల పరిధిలోని వెంకిర్యాల గ్రామంలో శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా వేద బ్రాహ్మణుల చేత ఘనంగా హోమాలు,పూజలు,శోభాయాత్ర నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమము ప్రతి సంవత్సరము కసిరెడ్డి పెద్ద నారాయణరెడ్డి కుమారులు వెంకటరెడ్డి,జగన్మోహన్ రెడ్డి లు శ్రద్ధ తీసుకొని భక్తులు మరియు గ్రామస్తుల తోటి బ్రహ్మాండంగా నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో భగవంతుని దర్శించుకోవడానికి ఉమ్మడి జిల్లా మాజీ చైర్పర్సన్ కసిరెడ్డి నారాయణ రెడ్డి,బీబీనగర్ మండల పరిషత్ మాజీ అధ్యక్షులు యర్కల సుధాకర్ గౌడ్,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు,మాజీ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల అశోక్,గ్రామ ఉపసర్పంచ్ జిల్కపల్లి లక్ష్మీనారాయణ,పాలకమండలి సభ్యులు,బోడుప్పల్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి,తూనికల కొలతల రిటైర్డ్ అసిస్టెంట్ కమిషనర్ మర్నేని సంజీవరావు,బృందం,వెంకిర్యాల మాజీ ఎంపీటీసీ జాన లావణ్య మల్లేష్,యాదాద్రి భువనగిరి గొర్రెల కాపర్ల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోము రమేష్ కురుమ,బచ్చు అశోక్ గుప్తా,బచ్చు కైలాసం గుప్తా,బచ్చు శివకుమార్ గుప్తా,డబ్బికార్ రాజేశ్వర్,మడుపు రాకేష్ మరియు భక్తులు పాల్గొన్నారు.

# భక్తి పారవశ్యంలో వినాయక్ నగర్.. ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ మే 12** హనుమాన్ పెద్ద జయంతి సందర్భంగా వినాయక్ నగర్లో శ్రీరామ యువసేన ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి విగ్రహం మరియు చిత్రపటానికి పూలదండలతో ప్రత్యేక అలంకరణ చేసి ఘనంగా పాలాభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు పులిహోర ప్యాకెట్లు, అన్నప్రసాదాలు, మజ్జిగను భారీ ఎత్తున పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శ్రీరామ యువసేన సభ్యులు మాట్లాడుతూ హనుమాన్ జయంతి వేడుకలను యువత భక్తి, సేవా భావంతో నిర్వహించడం ఆనందదాయకమన్నారు. వినాయక్ నగర్ ప్రాంతంలో భక్తిమయ వాతావరణం నెలకొనగా, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు.ఆంజనేయస్వామి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.ఈ కార్యక్రమంలో కళ్లెపు సంతోష్ గౌడ్, వల్లభు టిల్లు యాదవ్, చెన్నోజు అనిల్ చారి, కళ్లెపు సాయి ప్రసాద్ గౌడ్, గణేష్ గౌడ్, రాహుల్, మహేష్, అలీ శ్రీనాథ్, గోరక్ సంతోష్, గట్టు వినయ్ గౌడ్, సుంకోజు తరుణ్ తేజ్, ఓరగంటి మహేష్, మెడబోయిన సాయికుమార్ ముదిరాజ్, కర్పే శివకుమార్, కల్లపు సురేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రావెల్ సంస్థలు.. మధ్యవర్తులమని తప్పించుకోలేవు

హైదరాబాద్: ట్రావెల్ సంస్థలు మధ్యవర్తులమని తప్పించుకోవడం కుదరదని, ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చడంలో పూర్తి బాధ్యత వారిపై ఉంటుందని హైదరాబాద్ జిల్లా వినియోగదారుల కమిషన్-3 వ్యాఖ్యానించింది. రీఫండ్ పాలసీ, వాలిడిటీ, ప్రయాణికుల హక్కుల సమాచారాన్ని సకాలంలో తెలియజేయాల్సిన బాధ్యత వారిపైనా ఉంటుందని పేర్కొంటూ బేగంపేటలోని ఎయిర్ ట్రావెల్ ఎంటర్ప్రైజెస్ ఇండియా లిమిటెడ్కు జరిమానా విధించింది. రూ.1,02,616 రీఫండ్ చేయడంతోపాటు రూ.25 వేల పరిహారం, రూ.10 వేల కేసు ఖర్చులు 45 రోజుల్లో చెల్లించాలని ఆదేశించింది. దోమలగూడకు చెందిన సీహెచ్ అంబికాదేవి 2020 మార్చి 19న హైదరాబాద్ నుంచి సెయింట్లూయిస్కు బ్రిటిష్ ఎయిర్వేస్లో వెళ్లేందుకు ఎయిర్ ట్రావెల్ ఎంటర్ప్రైజెస్ ద్వారా టికెట్ కొనుగోలు చేశారు.

# వినతులు స్వీకరిస్తూ.. అభివృద్ధిని వివరిస్తూ..
# రామసింగవరంలో సాగిన గ్రామ దర్శిని.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 12 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, పరిష్కార మార్గాలను అన్వేషించడమే లక్ష్యంగా ద్వారక తిరుమల మండలం రామసింగవరం గ్రామంలో మంగళవారం రాత్రి 'గ్రామ దర్శిని 2.0' కార్యక్రమం నిర్వహించారు. గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆదేశాల మేరకు కూటమి నాయకులు గ్రామంలో పర్యటించారు.గత రెండు సంవత్సరాల కూటమి పాలనలో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రత్యేక కృషితో రామసింగవరం గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను నాయకులు ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామస్తుల నుంచి సమస్యలకు



సంబంధించిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ... "ఈ గ్రామానికి ఇంకా కావలసిన మౌలిక వసతుల కల్పనకు, గ్రామ సమగ్ర అభివృద్ధికి పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకోవడానికి గ్రామ దర్శిని వేదికగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల గ్రామ దర్శిని సమన్వయ కమిటీ సభ్యులు, మాజీ జడ్పీటీసీ దేవరపల్లి వీరాస్వామి చౌదరి, రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి ఏపూరి దాలయ్య, జడ్పీటీసీ శ్యామ్యులు,జి.కొత్తపల్లి సొసైటీ చైర్మన్ రేగంటి రాంబాబు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, కంపసాటి రామకృష్ణ, ముత్తింటి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ పిచ్చుకల గణపతి, ఐటీడీపీ అధ్యక్షులు ఏపూరి కిషోర్, తెలుగు మహిళ అధ్యక్షురాలు గుంటి సత్య, ఉండుర్తి రమణ, గ్రామ పార్టీ అధ్యక్షులు రాసమంటి శ్రీను, గ్రామ సచివాలయం సిబ్బంది ,కూటమి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామ సమస్యలను పరిష్కరించి, రామసింగవరాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని నేతలు ఈ సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా హనుమాన్ శోభాయాత్ర

**చింతపల్లి, మే 12 (జన సముద్రం న్యూస్ ప్రతినిధి):**

చింతపల్లి మండలం కుర్మేడ్ గ్రామంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకలు భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చేపట్టిన హనుమాన్ శోభాయాత్ర గ్రామంలో ఆధ్యాత్మిక వెలుగులు నింపుతూ అంగరంగ వైభవంగా సాగింది.

గ్రామంలోని హనుమాన్ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు, హనుమాన్ చాలీసా పారాయణాలు, భజనలు నిర్వహించారు. అనంతరం దేవాలయం వద్ద ప్రత్యేక అలంకరణల మధ్య స్వామివారి ఆశీస్సులతో శోభాయాత్రను ప్రారంభించారు. చిన్నారులు, యువకులు, మహిళలు, వృద్ధులు భక్తి ఉత్సాహాలతో





పాల్గొని "జై శ్రీరామ్", "జై హనుమాన్" నినాదాలతో గ్రామమంతా మార్మోగించారు.కుర్మేడ్ గ్రామం నుండి కుర్మెడు ఎక్స్ రోడ్ వరకు శోభాయాత్ర ఘనంగా సాగి, అనంతరం తిరిగి హనుమాన్ దేవాలయం వద్ద ముగిసింది. ఈ కార్యక్రమం సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హనుమాన్ జయంతి వేడుకలను భక్తి భావనతో నిర్వహించారు

# మాజీ మీరూ మెచ్చా నాగేశ్వరరావుకే ప్రజా మొగ్గు .

**జనసముద్రం న్యూస్ మే 12 జిల్లా స్టాపర్ ఉమ్మడి ఖమ్మం జిల్లా**

సోషల్ మీడియా వేదికగా జరిగిన ఒక పబ్లిక్ ఒపీనియన్ పోల్‌లో అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే,దీ=రా పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు గారు భారీ ఆధిక్యాన్ని కనబరిచారు. పొలిటిక్స్ 365 నిర్వహించిన ఈ సర్వేలో ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గారి కంటే మెచ్చా నాగేశ్వరరావు గారి పనితీరు బాగుందని మెజారిటీ ప్రజలు ఓటు వేశారు.ఈ పోల్‌లో మెచ్చా నాగేశ్వరరావు గారికి ఏకంగా 67% ఓట్లు రాగా, ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు గారికి కేవలం 29% మాత్రమే లభించాయి. ప్రధానంగా మెచ్చా గారి హయాంలో జరిగిన సెంట్రల్ లైటింగ్, సిసి రోడ్లు, 100 బెడ్ల ఆసుపత్రి,డయాలసిస్ సెంటర్,గర్భిణి స్త్రీలకోసం




ఆపరేషన్ థియేటర్,డిగ్రీ కళాశాల,=రా కార్యాలయం,కోర్టు,పోడు భూములకు పట్టాలు,తారు రోడ్లు వంటి అనేక అభివృద్ధి పనులను నెటిజన్లు కామెంట్ బాక్స్‌లో గుర్తు చేసుకుంటున్నారు.సాధారణంగా ఎన్నికల తర్వాత అధికార పార్టీ ఎమ్మెల్యేల హవా ఉంటుంది. కానీ, సోషల్ మీడియా పోల్‌లో మాజీ ఎమ్మెల్యేకు ఈ స్థాయిలో మద్దతు లభించడం నియోజకవర్గంలో మారుతున్న రాజకీయ సమీకరణాలకు మరియు ఆయన చేసిన పనులపై ప్రజల్లో ఉన్న నమ్మకానికి నిదర్శనమని విశ్లేషకులు భావిస్తున్నారు.మరికొందరైతే ప్రస్తుత కాంగ్రెస్ కంటే గత దీ=రా ప్రభుత్వమే మెరుగని చెప్తున్నారు.

# గ్రామపంచాయతీ తీర్మాన ప్రతి సమర్పించడంలో
# ఆలస్యంపై సర్పంచ్ కు షో కాజ్ నోటీసు జారీ,

- **మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 12, 2026:**

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి సంబంధించిన గ్రామపంచాయతీ తీర్మానం ప్రతిని సమర్పించడంలో జాప్యంపై చెన్నూర్ మండలం సోమనపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ తోకల మల్లేష్ కు షో కాజ్ నోటీసు జారీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు.



రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ప్రాజెక్టుకు ప్రాధాన్యతనిచ్చి, మంచిర్యాల జిల్లాలోని చెన్నూరు మండలం సోమన్‌పల్లి గ్రామ పంచాయతీలో మంజూరు చేసి పాఠశాల నిర్మాణానికి తగినంత నిధులను విడుదల చేస్తుందని తెలిపారు. పాఠశాల నిర్మాణానికి అవసరమైన గ్రామ పంచాయతీ తీర్మానం ప్రతిని సమర్పించడంలో విపరీతమైన జాప్యం జరుగుతున్నట్లు గమనించడం జరిగిందని, ఈ విషయమై సరైన వివరణ కోరుతూ నోటీసు జారీ చేయడం జరిగిందని, సకాలంలో వివరణ అందించని పక్షంలో తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018లోని సెక్షన్ 37(5) చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# రైస్ మిల్లర్లు దాన్యం దిగుమతి ప్రక్రియ
# వేగవంతం చేయాలి,

- **మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 12, 2026:**

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు తరలించిన ధాన్యం దిగుమతి ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. మంగళవారం జైపూర్ మండలం ఇందారంలోని జయలక్ష్మి రైస్ మిల్లు, మందమర్రి మండలం అందుగులపేటలోని వెంకటేశ్వర రైస్ మిల్లులను సందర్శించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు



కలెక్టర్(రెవెన్యూ) వి.రాములు, మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాల నుండి కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు తరలించిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకోవాలని తెలిపారు. ఒకరోజులో కనీసం 10 నుంచి 15 లారీల ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని,



అవసరం మేరకు హమాలీల సంఖ్య పెంపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ దీక్ష సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ.

**జన సముద్రం న్యూస్ మే 12 జిల్లా స్టాపర్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

మంగళవారంహనుమాన్ జయంతి సందర్భంగా ఎండాకాలం కావడంతో భక్తుల దాహార్తిని తీర్చు నిమిత్తం రామాలయంతూర్పు మెట్ల సమీపం లో శ్రీరామ దీక్ష ప్రచార సేవా సమితి వారి ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయం ఈవో దామోదర్ రావు గారిచే ప్రారంభించబడినఈ కార్యక్రమము నందు అధిక సంఖ్యలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీరామ దీక్ష ప్రచార సేవా సమితి సభ్యులు కొండ స్వామి,గండేపల్లి హనుమంతరావు,కోలే దామోదర్ రావు, మురికిపూడి గోపి.



బెల్లంకొండ వెంకట సత్యనారాయణ, సత్తి లింగం, సతీష్, జగన్, నాగ శ్రీను కొప్పుల శ్రీను. విజయ్ తదితరులుపాల్గొన్నారు ఎండలు అధికంగా ఉండి భక్తులు ఇబ్బందులు పడుతున్న సమయంలో భక్తులకు మజ్జిగ ప్యాకెట్లుపంపిణీ చేసిన నిర్వాహకులను రామాలయం ఈవో అభినందించారు.

## సూరారం శివారులో పేకాట స్థావరంపై పోలీసుల దాడి





**ఎల్కతుర్తి మే 12(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.సూరారం గ్రామానికి చెందిన ఐదుగురు వ్యక్తులు గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్నారనే సమాచారం అందడంతో పోలీసులు దాడి నిర్వహించారు.ఈ దాడిలో నిందితుల వద్ద నుంచి రూ.6,300 నగదు, మూడు బైకులు, నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై నర్సింగరావు తెలిపారు.అనంతరం నిందితులపై జూద నిరోధక చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.గ్రామ శివారుల్లో అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## వెస్ట్ హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీకి ఘన సత్కారం

**మల్కాజ్గిరి జన సముద్రం న్యూస్ మే 12**





వెస్ట్ హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతనంగా ఏర్పడిన కమిటీ సభ్యులను 186 మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రెసిడెంట్ నరసింహ , చైర్మన్ నాగేంద్ర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ మల్లేష్‌తో పాటు ఇతర కోర్ కమిటీ సభ్యులకు శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ కొత్త కమిటీ ప్రజా సమస్యల పరిష్కారానికి, కాలనీ అభివృద్ధికి సమిష్టిగా పనిచేయాలని ఆకాంక్షించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ సేవా కార్యక్రమాల్లో ముందుండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో 186 మౌలాలి డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉస్మాన్, షకిల్, భీమ్రాజ్, పాండురంగ చారి, సలీం తదితరులు పాల్గొన్నారు. అలాగే యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజయ్, లక్ష్మణ్, నాని, అభిలాష్ తదితర యువ నాయకులు పాల్గొని నూతన కమిటీకి శు భాకాంక్షలు తెలిపారు.

## ప్రత్యేక పూజలో పాల్గొన్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**





బీబీనగర్ మండల కేంద్రంలో వైబ్ర కంపెనీ దగ్గరలో ఉన్న శ్రీ బాలాంజనేయ స్వామి దేవాలయంలో,ఈస్ట్ సిటీ హనుమాన్ దేవాలయంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకుని నిర్వహిస్తున్న ప్రత్యేక పూజ,హోమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.అనంతరం పొద్దుటూరి నవీన్ దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంబించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సుగ్రీవాచారి,మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి.అక్బర్,పింగల్ అన్న సేవాదల్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్,పింగల్ అన్న సేవాదల్ అధ్యక్షులు ఎండీ.మోయిన్,పింగల్ అన్న సేవాదళ్ సభ్యులు తుమ్మల నరసింహ రెడ్డి,దేవరుప్పల శ్రీధర్,సనాది నవీన్,శివ,మహేష్,వెంకట్,ఉట్కూరి నాని తదితరులు పాల్గొన్నారు.

# వరుస ఫ్లాపులతో ముందు జాగ్రత్త

## రెమ్యూనరేషన్ భారీగా తగ్గించుకున్న రవితేజ

మాస్ మహారాజా రవితేజ గత కొంతకాలంగా బాక్సాఫీస్ వద్ద సరైన విజయాన్ని అందుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకప్పుడు వరుస హిట్లతో టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక మార్కెట్‌ను సృష్టించుకున్న రవితేజ, ఇప్పుడు వరుస పరాజయాలతో కెరీర్‌లో వైఫల్య దశను ఎదుర్కొంటున్నారు. ఇటీవల విడుదలైన సినిమాలు ప్రేక్షకులను ఆశించిన స్థాయిలో ఆకట్టుకోకపోవడంతో, ఆయన తన తదుపరి ప్రాజెక్టుల విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నట్లు సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఇప్పటివరకు కమర్షియల్ ఎంటర్‌టైనర్స్‌తో ప్రేక్షకులను అలరించిన రవితేజ, ఇప్పుడు మార్కెట్ పరిస్థితులను బట్టి తన నిర్ణయాల్లో మార్పులు చేస్తున్నారని తెలుస్తోంది. ముఖ్యంగా రెమ్యూనరేషన్ విషయంలో ఆయన తీసుకున్న తాజా నిర్ణయం చిత్రసీమలో హాట్ టాపిక్‌గా మారింది. ఒకప్పుడు సినిమా కోసం రూ.25 కోట్ల వరకు పారితోషికం తీసుకున్న రవితేజ,




ప్రస్తుతం తన రెమ్యూనరేషన్‌ను రూ.15 కోట్లకు తగ్గించుకున్నారని ప్రచారం. నిర్మాతలపై అదనపు భారం పడకుండా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నారని టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. వరుస డిజాస్టర్ల తర్వాత మార్కెట్‌లో తన స్థాయిని మళ్లీ నిలబెట్టుకోవాలంటే ముందుగా మంచి విజయాన్ని అందుకోవాల్సిన అవసరం ఉందని రవితేజ భావిస్తున్నారట. అందుకే ప్రస్తుతం కథల ఎంపికలో కూడా ఆయన చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ప్రస్తుతం రవితేజ నటిస్తున్న తాజా చిత్రం 'ఇరుముడి' పై ఇండస్ట్రీలో మంచి ఆసక్తి నెలకొంది. దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కిస్తున్న ఈ సినిమా రవితేజ కెరీర్‌లో పూర్తిగా భిన్నమైన ప్రయత్నంగా చెబుతున్నారు. ఇప్పటివరకు ఎక్కువగా మాస్, కామెడీ, యాక్షన్ ఎంటర్‌టైనర్స్ చేసిన రవితేజ, ఈసారి థ్రిల్లర్ జానర్‌ను ఎంచుకోవడం అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. 'ఇరుముడి' సినిమా కథ, ట్రీట్‌మెంట్, రవితేజ పాత్ర పూర్తిగా కొత్తగా ఉండబోతున్నాయని సమాచారం. ఈ సినిమా విజయమే ఇప్పుడు ఆయన కెరీర్‌కు చాలా కీలకంగా మారింది. ఒకవేళ ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయం సాధిస్తే రవితేజ మళ్లీ ఫామ్‌లోకి రావడం ఖాయమని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు.. ప్రముఖ సింగర్‌కు జైలు శిక్ష

ప్రముఖ పాప్ సింగర్ బ్రిట్నీ స్పియర్స్ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నేరాన్ని అంగీకరించారు. దక్షిణ కాలిఫోర్నియాలో మార్చిలో ఆమెపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదైన విషయం తెలిసిందే. దీనిపై సోమవారం విచారణ జరగ్గా.. ఆమె నేరాన్ని అంగీకరించారు. దీంతో ఆమెకు వెంచురా కౌంటీ సుపీరియర్ కోర్టు ఒకరోజు జైలు శిక్షతో పాటు కొన్ని నిబంధనలు విధించింది. శిక్షతో పాటు ఆమె భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం చేయకుండా ఉండటానికి కోర్టు పలు కీలక ఆదేశాలు జారీ చేసింది. మూడు నెలల పాటు ప్రభుత్వం నిర్వహించే డ్రంక్ అండ్ డ్రైవ్ అవగాహన కార్యక్రమంలో పాల్గొనాలని ఆదేశించింది. ప్రతి వారం థెరపీ సెషన్లకు హాజరుకావాలని, నెలకు రెండుసార్లు తప్పనిసరిగా సైకియాట్రిస్ట్‌ను కలవాలని సూచించింది.



# విడాకుల జాబితాలో మరో నటి

## భర్తను అన్ ఫాలో చేసిన మౌనీరాయ్

నటి మౌనీరాయ్ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఒక వార్త కొన్ని రోజులుగా నెట్టింట వైరల్ అవుతోంది. భర్త సూరజ్ నంబియార్‌తో ఆమె విడిపోతున్నట్లు నెట్టింట ప్రచారం జరుగుతోంది. తాజాగా ఈ వార్తలకు బలం చేకూర్చేలా ఇన్‌స్టాగ్రామ్‌లో వీరిద్దరూ ఒకరికొకరు అన్‌ఫాలో చేసుకున్నారు. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే మౌనీ రాయ్ తనకు సంబంధించిన విషయాలను పంచుకుంటూ టూర్స్ ఫొటోలను షేర్ చేస్తుంటారు. కొన్ని రోజులుగా భర్తతో ఉన్న ఫొటోలు పోస్ట్ చేయలేదు. మరోవైపు సూరజ్ నంబియార్ ఇన్‌స్టాలో పెళ్లి ఫొటోలు కూడా కనిపించడం లేదు. అలాగే రూమర్స్‌ను ఇద్దరూ ఖండించకపోవడంతో ఈ



అంశం చర్చనీయాంశంగా మారింది. 2022 జనవరిలో తన ప్రియుడు సూరజ్ నంబియార్‌ను మౌనీరాయ్ గోవాలో వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. సినిమాల విషయానికొస్తే.. మౌనీరాయ్ 'విశ్వంభర'లో ఓ స్పెషల్ సాంగ్ చేసినట్లు సమాచారం. చిరంజీవి హీరోగా వశిష్ఠ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. చిరంజీవి సూపర్ హిట్ సినిమా 'ఖైదీ'లోని రగులుతోంది మొగలిపొద.. పాట రీమేక్‌కు మౌనీరాయ్‌తో కలిసి చిరు మరోసారి మెస్మరైజ్ చేయనున్నట్లు తెలుస్తోంది.



# ప్రియాంకకు గ్లోబల్ వాన్‌గార్డ్ గౌరవం

ఈ మధ్య ఎప్పటికప్పుడు అంతర్జాతీయ వేడుకల్లో ప్రెజెంటర్‌గా రెడ్‌కార్పెట్‌పై హొయలొలికిస్తూ కనిపిస్తున్నారు బాలీవుడ్ అందాల తార ప్రియాంక చోప్రా. ఇప్పుడదే ప్రపంచ వేదికపై ప్రతిష్ఠాత్మకంగా భావించే గ్లోబల్ వాన్‌గార్డ్ ఆనర్ పురస్కారాన్ని ఆమె అందుకున్నారు. ఈ విషయాన్ని ప్రియాంక ఇన్‌స్టా వేదికగా పంచుకున్నారు. "ఈ గౌరవంతో పాటు ఇక్కడ ఉన్న సమూహంలో నేను భాగమయ్యాననే అనుభూతిని కలిగించినందుకు గోల్డెన్ హౌస్ వారికి ధన్యవాదాలు. ఇప్పటి వరకు నా ప్రయాణంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞురాలిని"అనే క్యాప్షన్‌ని పేర్కొన్నారు. ఇటీవల లాస్ ఏంజెలెస్‌లోని మ్యూజిక్ సెంటర్‌లో జరిగిన గోల్డ్ హౌస్ అయిదవ ఎడిషన్ గోల్డ్ గాలాకు ఆమె హాజరయ్యారు. ఆసియా పసిఫిక్‌తో పాటు పాశ్చాత్య వినోద రంగంలో సంస్కృతులను అనుసంధానించడంలో గణనీయమైన కృషి చేసినందుకుగానూ.. ప్రియాంక 25 ఏళ్ల కెరీర్‌ని గుర్తిస్తూ ఈ పురస్కారం ఆమెను వరించింది. ప్రపంచవ్యాప్తంగా ఆసియా పసిఫిక్ ప్రాంతానికి చెందిన సంస్కృతి, వినోదంతో కూడిన పలు రంగాలలో అత్యంత ప్రభావవంతులైన వంద మందిని సత్కరించే వేడుక గోల్డ్ గాలా. ఈ ఏడాది 'ఏ న్యూ గోల్డ్ వరల్డ్' అనే థీమ్‌తో జరిగింది. ఇటీవలే 'సిటాడెల్ 2'లో కనిపించారు ప్రియాంక. ప్రస్తుతం దర్శకుడు రాజమౌళి తెరకెక్కిస్తున్న 'వారణాసి' చిత్రంతో బిజీగా ఉన్నారు.

# కమల్-రజనీ మూవీలో త్రిష



తమిళనాడులో ఎన్నికల సందడి మొదలు... గత కొన్ని రోజులుగా త్రిష పేరు మార్మోగిపోతోంది. ముఖ్యమంత్రిగా తమిళ సూపర్‌స్టార్ విజయ్ ప్రమాణ స్వీకారోత్సవంలోనూ త్రిష ప్రధాన ఆకర్షణగా నిలిచారు. తమిళనాడు రాజకీయాల్లోకి ఆమె కూడా ప్రవేశిస్తారన్న ప్రచారం సామాజిక మాధ్యమాల్లో మొదలైంది. అయితే ఆమె వరుస సినిమాలతో సందడి చేయబోతోంది. మరోవైపు కొత్త ప్రాజెక్టుల విషయంలోనూ ఆమె పేరు బలంగా వినిపిస్తోంది. రజనీకాంత్, కమల్‌హాసన్ కలిసి చేయనున్న సినిమాలోనూ త్రిష కథానాయికగా నటించనున్నట్టు సమాచారం. నాలుగున్నర దశాబ్దాల తర్వాత రజనీకాంత్, కమల్‌హాసన్ కలిసి ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆ సినిమాలోనే త్రిష ఓ కథానాయికగా నటించనున్నట్టు తెలుస్తోంది. అదే నిజమైతే ఈ కలయిక మరింత ప్రత్యేకం కానుంది. దీనిపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశాలున్నాయి. తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన అనంతరం ఇన్‌స్టాలో ఓ పోస్ట్‌ని పంచుకున్నారు త్రిష. ప్రేమ ఎప్పుడూ గట్టిగానే వినిపిస్తుంది... అనే వ్యాఖ్యని జోడిస్తూ, తన ముస్తాబు వెనకున్న తన బృందానికి కృతజ్ఞతలు చెప్పింది.

# శ్రీనివాస మంగాపురం సెకండ్ సింగిల్ ప్రోమో

మంగళవారం సినిమా హిట్ తరువాత అజయ్ భూపతి దర్శకత్వం వహిస్తోన్న చిత్రాల్లో శ్రీనివాస మంగాపురం ఒకటి. ఘట్టమనేని వారసుడు జయకృష్ణ హీరోగా పరిచయమవుతోన్న ఈ చిత్రంలో బాలీవుడ్ భామ రవీనా టాండన్ కుమార్తె రషా తడానీ హీరోయిన్ గా నటిస్తోంది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, సాంగ్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సినిమాను వైజయంతీ మూవీస్ బ్యానర్ పై అశ్వినీదత్ సమర్పించడం మరింత బజ్ ని క్రియేట్ చేసింది. తాజాగా శ్రీనివాస మంగాపురం నుంచి సెకండ్ సింగిల్ ప్రోమోను మేకర్స్ రిలీజ్ చేశారు. మంగా మంగా అంటూ సాగే ఈ సాంగ్ ఆద్యంతం ఆకట్టు కొంటుంది. తిరుపతిలో జరిగే ప్రేమకథగా శ్రీనివాస మంగాపురం తెరకెక్కుతోంది. కొత్తగా తిరుపతి కొచ్చిన కుర్రోళ్ళని బతకనివ్వరా..? అన్నదమ్ములు లేరా మీకు? అంటూ హీరో.. హీరోయిన్ అందాన్ని చూసి మైమరచిపోయి.. ఆమెపై ఉన్న ప్రేమ భావాలను తెలిపుతున్నట్లు లిరిక్స్ వింటుంటే అర్థమవుతోంది.జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన ఈ సాంగ్ కి కాసర్ల శ్యామ్ లిరిక్స్ అందించాడు. ఇక రేవంత్ తన వాయిస్ తో ఈ సాంగ్ ని నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్లాడు. జయకృష్ణ క్యూట్ స్టెప్స్, మాస్ లుక్, రషా అందం, విజువల్స్ అదిరిపోయాయి. మే 13 న ఫుల్ సాంగ్ ను రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు. ప్రస్తుతం షూటింగ్ జరుపుకొంటున్న ఈ చిత్రం త్వరలోనే రిలీజ్ కి సిద్ధమవుతోంది.



# రామభక్త హనుమంతుని సేవలో బ్రహ్మారెడ్డి..!




**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మే 12**
హనుమాన్ జయంతి సందర్భంగా పట్టణంలోని పలు ఆంజనేయస్వామి దేవాలయాల్లో మంగళవారం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొని, స్వామి వారి ఆకు పూజ, విశేషపూజలు నిర్వహించి, తరించారు. ముందుగా శ్రీశైలం రోడ్డులోని శ్రీ పెద్దాంజనేయ స్వామి వారి దేవస్థానంలో కొలువుదీరిన శ్రీ రామాంజనేయ స్వామి వారిని ఎమ్మెల్యే.. ఆయన సతీమణి శోభారాణి, తనయులు గౌతమ్ లతో కలిసి దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని లక్ష్మీదేవి మిద్దెలు వద్దనున్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించి, వేదపండితుల అశీర్వచనాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెంట పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, టీడీపీ నాయకులు కజ్జం సైదయ్య, బండ్ల బ్రహ్మయ్య, కంభపాటి అనిల్, కొమెర అనంత రాములు, మంజుల వెంకటేశ్వర్లు, జానీ తదితరులు ఉన్నారు.

# ఆంజనేయ స్వామి మాన్యంలో జూలకంటి పూజలు..!




**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మే 12**
మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి మాన్యంలో కొలువుదీరిన శ్రీ వీరాంజనేయస్వామి వారి దేవస్దానంలో మంగళవారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి దంపతులు, జూలకంటి గౌతమ్ రెడ్డి లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా స్వామి వారికి సహస్ర నామాలతో ఆకుపూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి,వేదపండితులువేదాశీర్వచనలుఅందుకున్నారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట టీడీపీ మండలాద్యుక్షుడు చపారపు అబ్బిరెడ్డి, గొంటు సుమంత్ రెడ్డి, రామకృష్ణ, సిద్దయ్య, కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# హనుమజ్జంతి వేడుకల్లో జూలకంటి దంపతులు..!




**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మే 12**
మండల పరిధిలోని శిరిగిరిపాడు గ్రామంలో కొలువుదీరిన శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం జరిగిన హనుమజ్జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే జూలకంటి దంపతులు పాల్గొని, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించి, ఆకుపూజ, విశేషపూజలతో సేవించి, మొక్కులు తీర్చుకున్నారు.
తీర్థప్రసాదాలను స్వీకరించి, వేదపండితులు వేదాశీర్వచనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి, జూలకంటి అక్కిరెడ్డి, టీడీపీ రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరి కుర్రి శివారెడ్డి, సంజీవ్ రెడ్డి, వెల్దుర్తి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గూడూరులో ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

## ఐదుగురు నర్సులకు 'ఆత్మీయ సత్కారం' చేసిన ప్రగతి సేవా సంస్థ..!




**నెల్లూరు, మే 12, జన సముద్రం జిల్లా ప్రతినిధి**
నెల్లూరు జిల్లా గూడూరు పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రోగుల పట్ల కంటికి రెప్పలా ఉంటూ సేవలు అందిస్తున్న నర్సుల కృషిని గుర్తిస్తూ, ఈ సందర్భంగా ఐదుగురు నర్సులను సంస్థ ప్రతినిధులు ఆత్మీయ సత్కారంతో గౌరవించారు.
సన్మాన గ్రహీతలు:
విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన, నర్సులను ఘనంగా సత్కరించారు:
వై. ధరణి,ఆర్.ఎస్.ఆర్. లక్ష్మీకాంతం, ఓ. తులసి,ఏ. ప్రసన్న కుమారి,కే. కళ్యాణి, ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్,మాట్లాడుతూ సందర్భంగా "మనం అనారోగ్యంతో ఆసుపత్రికి వెళ్ళినప్పుడు వైద్యులతో సమానంగా, తల్లిలా మనల్ని ఆదరించి సేవలు చేసేది నర్సులే. ముఖ్యంగా కరోనా వంటి కష్టకాలంలో తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి, కుటుంబాలకు దూరంగా ఉండి ప్రజల ప్రాణాలను కాపాడిన వీరి సేవలు వెలకట్టలేనివి. వారి త్యాగాలను స్మరించుకుంటూ ఈరోజు ఈ చిన్న సత్కారం చేయడం మా సంస్థకు గర్వకారణం" అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరిడెంట్ జరీనా, హాస్పిటల్స్ సిబ్బంది, ప్రగతి సేవా సంస్థ సభ్యులు, వాకాటి రామ్మోహన్, వెంకట్, సంచి ముని ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు..

# లక్కిరెడ్డి పల్లెలో ఘనంగా హనుమాన్ జయంతి




**లక్కిరెడ్డిపల్లి:జనసముద్రం న్యూస్ మే 12 :**
లక్కిరెడ్డిపల్లి లోని ఆంజనేయ స్వామి గుడి లో హనుమాన్ జయంతిని ఎంతో ఘనంగా నిర్వహించారు అభయ ఆంజనేయ స్వామి గుడిలో మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారికి ఘనంగా పూజలు నిర్వహించారు ఉదయం ఆరు గంటల నుంచి ఆంజనేయ స్వామికి పసుపు కుంకుమ గంధముల తో అభిషేకాలు నిర్వహించారు పూలతో అలంకరించారు. ఉత్సవ విగ్రహానికి భక్తులు పాలాభిషేకం చేశారు. మధ్యాహ్నం హనుమాన్ భక్తులకు తీర్థ ప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో బైక్ ర్యాలీ లో బీజేపీ కృష్ణ, ఆంజనేయులు, విజయ భాస్కర్ భక్తులు మరియు కమిటీ నెంబర్లు పాల్గొన్నారు.

# ధూప దీప నైవేద్య అర్చకులకు ప్రధాన దేవాలయాల్లో శీఘ్ర దర్శనం

**- దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ యం. హనుమంతరావు**
**- ధూప దీప నైవేద్య పథకం అర్చకులలో ఆనందం**



**ఎల్కతుర్తి మే 12(జనసముద్రం)**
దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ధూప దీప నైవేద్య పథకంలో పనిచేస్తున్న అర్చకులకు రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల్లో శీఘ్ర దర్శన సదుపాయం కల్పిస్తూ కమిషనర్ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ మేరకు కమిషనర్ కార్యాలయం, దేవాదాయ ధర్మాదాయ శాఖ, హైదరాబాద్ నుంచి 11-05-2026 తేదీన ఉత్తర్వులు వెలువడ్డాయి. ఇటీవల 05-05-2026న ప్రధాన కార్యదర్శి రెవెన్యూ (ఎండోమెంట్స్), దేవాదాయ శాఖ సంచాలకులు, ధార్మిక సలహాదారు తదితర అధికారులతో ధూప దీప నైవేద్య అర్చకుల సమావేశం జరిగింది.సమావేశంలో అర్చకులు మాట్లాడుతూ, శాఖ ద్వారా గుర్తింపు కార్డులు జారీ చేసినప్పటికీ కుటుంబ సమేతంగా ప్రధాన దేవాలయాలకు దర్శనానికి వెళ్లినప్పుడు శీఘ్ర దర్శనం కల్పించడంలేదని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.దీనిపై స్పందించిన దేవాదాయ ధర్మాదాయ శాఖ, ధూప దీప నైవేద్య పథకం కింద గుర్తింపు కార్డు కలిగిన అర్చకులు కుటుంబ సమేతంగా రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాలకు దర్శనార్థం వెళ్లినప్పుడు వారికి శీఘ్ర దర్శన సదుపాయం కల్పించాలని ఆదేశాలు జారీ చేసింది.



1

కమీషనర్ వారి కార్యాలయము,
దేవాదాయ ధర్మాదాయ శాఖ, హైదరాబాద్

సర్క్యులర్ ఆర్.సి.నెం.ఎఫ్3/14854/2025 తేదీ: 11.05.2026

విషయం: దేవాదాయ ధర్మాదాయ శాఖ - ధూప దీప నైవేద్య పథకం అర్చకులకు రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల్లో శీఘ్ర దర్శనం సదుపాయం కల్పించుటకై - ఉత్తర్వులు.

సూచిక: ధూప దీప నైవేద్య పథకం అర్చకులతో సమావేశం తేదీ:05.05.2026.

***

ధూప దీప నైవేద్య పథకం అర్చకులతో ప్రధాన కార్యదర్శి, రెవిన్యూ (ఎండోమెంట్స్), సంచాలకులు, దేవాదాయ ధర్మాదాయ శాఖ, ధార్మిక సలహాదారు మరియు ఇతర అధికారులతో తేదీ:05.05.2026న జరిపినటువంటి సమావేశంలో, ధూప దీప నైవేద్య అర్చకులు, దేవాదాయ ధర్మాదాయశాఖ ద్వారా అర్చకులుగా గుర్తింపు కార్డులు జారీ చేసినప్పటికి, సదరు అర్చకులు కుటుంబ సమేతంగా ప్రధాన దేవాలయాలకు దర్శనార్థమై వెళ్ళినపుడు అక్కడి సిబ్బంది శీఘ్ర దర్శనమునకు అనుమతించుటలేదని తెలిపినారు.

ధూప దీప నైవేద్య అర్చకుల అభ్యర్థన మేరకు ధూప దీప నైవేద్య అర్చకునిగా గుర్తింపు కార్డు కలిగిన అర్చకులు కుటుంబ సమేతంగా దేవాదాయ ధర్మాదాయ శాఖలోని ప్రధాన దేవాలయాలకు దర్శనార్థమై వచ్చినట్లైతే వారికి, వారి కుటుంబ సభ్యులకు శీఘ్ర దర్శన సదుపాయం కలిగించవలసినదిగా ఉత్తర్వులు జారీ చేయడమైనది.

దీనిని ఎవరు ఉల్లంఘించరాదు.

సం.//
యం. హనుమంత రావు, ఐ.ఏ.ఎస్.,
డైరెక్టర్
అదనపు కమిషనర్

వారికి;
1. కార్యనిర్వాహణ అధికారులు, 6 (a), 6 (b) and 6 (c) స్థాయి దేవాలయాలు.
2. ప్రాంతీయ సంయుక్త కమిషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, హైదరాబాద్.
3. ఉప కమిషనర్లు, దేవాదాయ ధర్మాదాయ శాఖ, హైదరాబాద్ మరియు వరంగల్.
4. జిల్లా సహాయ కమిషనర్లు, దేవాదాయ ధర్మాదాయ శాఖ.
5. కాపీ సమర్పణ ముఖ్య కార్యదర్శి, రెవిన్యూ ఎండోమెంట్స్ డిపార్ట్మెంట్, తెలంగాణ ప్రభుత్వం.
6. శ్రీ గోవింద హరి, ధార్మిక సలహాదారులు.

ఈ ఉత్తర్వులను ఎవరూ ఉల్లంఘించరాదని కమిషనర్ యం. హనుమంతరావు, ఐఏఎస్ స్పష్టం చేశారు.

# శ్రీ పశుపతినాథ్ దేవస్థానంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

## మండల డి.డి.ఎన్.ఎస్ అధ్యక్షుడు ఆలయఅర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి





**ఎల్కతుర్తి మే 12(జనసముద్రం)**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని వల్లభాపురం గ్రామంలో గల శ్రీ పశుపతినాథ్ దేవస్థానం(శివాలయం) లో హనుమాన్ జయంతి సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.
ఆలయ ప్రాంగణం ఉదయం నుంచే భక్తులతో కళకళలాడగా, ఆధ్యాత్మిక వాతావరణంలో వేడుకలు ఘనంగా కొనసాగాయి.
ఈ సందర్భంగా స్వామివారికి రుద్రాభిషేకాలు, ప్రత్యేక అర్చనలు, అభయాంజనేయ స్వామికి మంత్రోచ్చారణల నడుమ మన్యసూక్త పంచామృత అభిషేక కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు సదా నిరంజన్ సిద్ధాంతి తెలిపారు.
అనంతరం స్వామివారికి మహా మంగళహారతి ఇచ్చి భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.
హనుమాన్ జయంతి మంగళవారం రావడం ఎంతో విశిష్టమైన సందర్భంగా భావిస్తున్నామని, ఈ పవిత్ర దినాన స్వామివారి సేవలో పాల్గొనడం తమ అదృష్టమని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తి గీతాలు, జై శ్రీరామ్ నినాదాలతో ఆలయ పరిసరాలను మార్మోగించారు.
ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గంజి భావన్ ఋషి, ఆలయ అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు.

# ధాన్యం దిగుబతిలో జాప్యం వద్దు

## - మిల్లర్ యజమానులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హైమావతి



**జన సముద్రం న్యూస్ కోహెడ**
**మే 12: (కోహెడ ప్రసాదరావు)**
మిల్లులలో వరి ధాన్యాన్ని దిగుమతిలో జాప్యం కాకుండా వచ్చిన 12 గంటల లోపు దిగుమతి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి మిల్లర్ యజమానులను ఆదేశించారు.
మంగళవారం సిద్దిపేట పట్టణంలోని హనుమాన్ నగర్ లోని రాజీవ్ రహదారి పక్కన గల జగదాంబ ఇండస్ట్రీస్, మందపల్లి లో లక్ష్మీ శ్రీనివాస ఆగ్రో ప్రొడక్ట్స్, చిన్నకోడూరు మండలం రామునిపట్ల గ్రామంలో శివ పార్వతి రైస్ మిల్, మల్లారం గ్రామాల్లోని రామాంజనేయ మిల్ లలో ధాన్యం దిగుమతి ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.
**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....**
జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు సజావుగా జరగాలంటే లారీలు ట్రాక్టర్ లలో మిల్లులకు పంపించిన ధాన్యాన్ని దిగుమతిలో జాప్యం చేయకుండా వెనువెంటనే దిగుమతి చేసుకోవాలని మిల్లర్ యజమానులను ఆదేశించారు.
మిల్లుకు వచ్చిన వాహనాలు 12 గంటల లోపు దిగుమతి చేసుకోవాలని లేనియెడల జరిమానా విధించాలనిసివిల్సప్లైఅధికారులకు ఆదేశించారు.
దిగుమతిలో జాప్యం కాకుండా ఎక్కువమంది హమాలీలను అందుబాటులో ఉంచుకోవాలని రోజు 30, 40 మంది హమాలీలు ఉండేలా తప్పనిసరిగా మెయింటైన్ చెయ్యాలని ఆదేశించారు.ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన వర్ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని ప్రవేటుగా కొనుగోలు చేసిన ధాన్యాన్ని తర్వాత దింపుకోవాలని తెలిపారు.ధాన్యం దిగుమతి కాగానే మిల్లర్ అక్నాలజ్మెంట్, ట్రక్ షిట్ జెనరేట్, ఓపిఎంఎస్ అప్లోడ్ పెండింగ్ ఉంచకుండా వెంటనే పూర్తి చెయ్యాలని ఆదేశించారు. దిగుమతిలో జాప్యం కాకుండా రెవెన్యూ అధికారులను నియమించినట్లు వేగంగా దిగుమతి చెయ్యాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట జిల్లా సివిల్ సప్లై అధికారి తనూజ, జిల్లా తూనికల కొలతల శాఖ అధికారి శివరంజని ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరులో పండుగలా 'మహానాడు'

**-యువనేత నారా లోకేష్ బాధ్యతలు చేపట్టాక తొలిసారి..**
**-సిఎం నారా చంద్రబాబు నాయుడు కి ప్రత్యేక ధన్యవాదములు..**
**-మహా నాడు ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి,**



**నెల్లూరు, మే 12, జనసముద్రం జిల్లాప్రతినిధి**
నెల్లూరు జిల్లా లోని కోవూరు నియోజకవర్గం, కొడవలూరు మండలం పరిధిలోని ఇఫ్కో కిసాన్ సెజ్ లో నిర్వహించనున్న తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మక'మహానాడు'ఏర్పాట్లు ఊపందుకున్నాయి. మంగళవారం కోవూరు శాసనసభ్యులు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి , జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ , సిఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీ మంతెన సత్య నారాయణ రాజు ,రాష్ట్రవక్ఫ్ బోర్డు చైర్మన్ శ్రీ షేక్ అబ్దుల్ అజీజ్ , రాష్ట్ర ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొలంరెడ్డి దినేష్ రెడ్డి , టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తో కలిసి మహానాడు ప్రాంగణాన్ని పరిశీలించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ, యువనేత , మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అయిన తర్వాత, మొట్టమొదటిసారిగా నెల్లూరు జిల్లాలో మహానాడు నిర్వహించడం సంతోషదాయకమని అన్నారు. ఈ మహానాడు వేదికగా పార్టీ ప్రతిష్టను మరింత ఇనుమడింపజేసేలా, కార్యకర్తలంతా కలిసి ఒక పండుగలా నిర్వహించుకోవాలని వారు పిలుపునిచ్చారు. నెల్లూరులో ప్రప్రథమంగా ఈ భారీ కార్యక్రమాన్ని నిర్వహించే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి జిల్లా ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మహానాడు పనులు ప్రస్తుతం అత్యంత వేగంగా జరుగుతున్నాయని, బుధవారం మహానాడు కమిటీ నాయకులు ప్రాంగణాన్ని సందర్శించి పనుల పురోగతిపై తుది దిశానిర్దేశం చేస్తారని వెల్లడించారు. జిల్లాలోని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ విభాగాల చైర్మన్లు, ముఖ్య నేతలందరూ సమన్వయంతో పనిచేసి మహానాడును దిగ్విజయం చేయాలని కోరారు. ఈ పర్యటనలో స్థానిక టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పంట కాలువ పూడికతీత పనులు ప్రారంభం



**మొగల్తూరు మే 12 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**
ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ చొరవతో పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం వారతిప్ప పంట కాలువ పూడికతీతపనులుమంగళవారంప్రారంభమయ్యాయి . నీటి సంఘం అధ్యక్షులు కలిదిండి అప్పలరాజు, ఉపాధ్యక్షులు కనుమూరి రఘుపతిరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.
**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,**
పంటకాలువల్లో పేరుకుపోయిన పూడిక కారణంగా రైతులకు సాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. కాలువ పూడికతీత పనులు పూర్తయితే సాగునీరు సకాలంలో రైతుల పొలాలకుచేరివ్యవసాయానికిఎంతోఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. రైతుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ప్రత్యేక చొరవ తీసుకొని పనులు ప్రారంభించారని తెలిపారు.
ఈ పనులతో మండలంలోని వ్యవసాయ భూములకు సాగునీటి సరఫరా మెరుగుపడి రైతులకు ప్రయోజనం అవుతుందని ఆయన తెలియజేశారు.

## 10% శాతానికి వసూలు వేలం వేయబడును

**జన సముద్రం న్యూస్ సికింద్రాబాద్ 12 మే**



రాణిగంజ్ డిపో నందు కార్గో పార్సిల్ సర్వీస్ లో అన్ క్లైమ్ పార్సిల్ వాటి గడువు ముగిసిపోవడంతో తీసుకెళ్లని పార్సలను వేలం పాట ద్వారా వేలం వేయాలని రాణిగంజ్ డిపో మేనేజర్ ఈ శ్రీధర్ గారు ఒక ప్రకటనలో తెలియజేయడం అయినది తేదీ 13-05-2026 బుధవారం నాడు మధ్యాహ్నం 15.00 నుండి సాయంత్రం17:00 రాణిగంజ్ డిపో ఆవరణలో వేలంపాట నిర్వహించడం జరుగుతుంది వేలంపాటలో కొన్ని వస్తువులు ఉన్నట్లు పేర్కొన్నారు కనుక ఆసక్తి ఉన్నవారు ఈ వేలంపాటలో పాల్గొని కోరడం జరిగినది డిపో మేనేజర్

## లక్కిరెడ్డిపల్లెలో బేటి బచావో, బేటి పడావో కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ శోభ, సిడిపిఓ జహ్రాబి





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మే 12**

లక్కిరెడ్డిపల్లె ఎంపీడీవో కార్యాలయము నందు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భేటీ బచావో బేటి పడావో కార్యక్రమాన్ని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లక్కిరెడ్డిపల్లె ఎస్సై గోల్కొండ శోభ పాల్గొన్నారు

లక్కిరెడ్డిపల్లె మండల పరిధిలోని పదవ తరగతిలో బాలికలు ఉత్తమ ఫలితాలను సాధించడం హర్షనీయమని ఐసిడిఎస్ డిపిఓ జహ్రాబి పేర్కొన్నారు మంగళవారం ఎంపీడీవో కార్యాలయం నందు భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా కిషోర్ బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు

ఈ సందర్భంగా సిడిపిఓ జహ్రాబీ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో కిషోరి వికాసంలో భాగస్వాములై జీవన నైపుణ్యాలు, ఆరోగ్యమేల, చట్టాలపై అవగాహన, పొందాలని తెలియజేశారు స్థానిక ఎస్సై గోల్కొండ శోభ మాట్లాడుతూ బాల్యవివాహాల నిరోధం,బాలికల భద్రత, చట్టాలపై అవగాహన, టోల్ ఫ్రీ నెంబర్లు, సైబర్ ఆన్లైన్ భద్రత గురించి కిషోరి బాలికలకు వివరించారు బాల్య వివాహాలపై అవగాహన టీనేజ్ గర్భిణీ పై వచ్చే సమస్యల గురించి సూపర్వైజర్ దాద్బి మాట్లాడారు చివరగా పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించిన బాలికలను 28 మంది ని ఎంపిక చేసి డాక్యుమెంట్ ఫైల్స్ ను అధికారులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు ఐసిడిఎస్ సూపర్వైజర్లు అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## హనుమాన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహణ





**రాయచోటి జనసముద్రం న్యూస్ మే 12**

హనుమాన్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం అన్నమయ్య జిల్లా రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని మాసాపేట కడపరోడ్డులో లక్షుంబావి సమీపంలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు

ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ టీడీపి అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారులి

ఈ సందర్భంగా ఆలయంలో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. రామనామ స్మరణతో ఆలయ పరిసరాలు భక్తితో మారుమోగాయి.

ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో ఆలయ అర్చకులు ప్రసాద్ బాబు ని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే ఆలయ కమిటీ సభ్యులు ప్రసాద్ బాబు గారికి ఆత్మీయ స్వాగతం పలికి శాలువా, గజమాలతో ఘనంగా సన్మానించారు

## నీట్ పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజీ పై సమగ్ర విచారణ చేపట్టాలి

### సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు




**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మే 12**

రాజస్థాన్ లో నీట్ పరీక్ష పత్ర లీకేజీ ఘటన దేశ విద్యా వ్యవస్థపై తీవ్ర మచ్చగా నిలిచిందని, ఈ ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ

లక్షలాది మంది విద్యార్థులు రాత్రింబవళ్లు కష్టపడి చదువుకుంటూ తమ భవిష్యత్తు కోసం పోటీ పడుతున్న సమయంలో ఇలాంటి ప్రశ్నాపత్రాల లీకేజీలు జరగడం అత్యంత దురదృష్టకరమన్నారు. డబ్బు, రాజకీయ ప్రభావంతో కొందరు అక్రమాలకు పాల్పడి విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

కేంద్ర ప్రభుత్వం మరియు సంబంధిత పరీక్షా నిర్వహణ సంస్థలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని విమర్శించారు. విద్యా వ్యవస్థపై ప్రజలకు, ముఖ్యంగా విద్యార్థులకు నమ్మకంకోల్పోయేపరిస్థితితీసుకురావడంబాధాకరమన్నారు.

నీట్ ప్రశ్నాపత్రం లీకేజీపై సమగ్ర దర్యాప్తు జరిపి, ఇందులో ప్రమేయం ఉన్న అధికారులపై, ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా పారదర్శకమైన పరీక్షా విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

విద్యార్థుల కష్టానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి జగన్ బాబు, టి ఆంజనేయులు, పవన్ తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలులను వేగవంతం చేయండి

### - వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లను ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**జనసముద్రం న్యూస్ కోహెడ,**
**మే 12: (కోహెడ ప్రసాదరావు)**




వరిధాన్యం, మొక్కజొన్న పంట కొనుగోళ్లపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి కొనుగోలు వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.మంగళవారం మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్ల పై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి, దానసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ కే.హైమావతి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. జిల్లాలో ఉన్న ప్రతి ప్రైవేట్ గోదామును అవసరమైతే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని, అవసరమైన అన్ని చట్టాలను వినియోగించి నిల్వ సదుపాయాలను పెంచాలని సూచించారు. కమ్యూనిటీ హాళ్లు, రైతు బజార్లను తాత్కాలిక షెడ్లుగా వినియోగించాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీలు, ఉన్నత స్థాయి పోలీసు అధికారులు కొనుగోలు ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని, అవసరమైన వాహనాల ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని సూచించారు.జిల్లాలో స్థానిక హమాలీలను 100 శాతం వినియోగించుకునేలా కార్యాచరణ రూపొందించాలని, ఎక్కడా హమాలీల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. హమాలీలు అధిక మొత్తంలో డబ్బు డిమాండ్ చేస్తే వారి లైసెన్సులను రద్దు చేయాలని, అవసరమైన పోలీసు సహకారం తీసుకోవాలని స్పష్టం చేశారు. కొన్ని చోట్ల ధాన్యం రైస్ మిల్లులకు చేరిన తర్వాత రైతులకు రశీదులు ఇస్తుండటం వల్ల కోతలు జరుగుతున్నాయని, ఇది ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకూడదని సీఎం స్పష్టం చేశారు.

కొనుగోలు కేంద్రాల్లోనే నాణ్యత పరిశీలన అనంతరం రైతులకు వెంటనే రశీదులు ఇవ్వాలని, రైస్ మిల్లుల వద్ద ఎలాంటి కోతలు ఉండకూడదని ఆదేశించారు. పంట రవాణా కోసం ఖాళీగా ఉన్న అన్ని వాహనాలు, ట్రాక్టర్లు, డీసీఎంలను పూర్తిస్థాయిలో వినియోగించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. తడిసిన ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

ప్రతి రైస్ మిల్లుకు కొనుగోళ్ల పర్యవేక్షణ కోసం సమర్థవంతమైన అధికారిని నియమించాలని, ఆయా అధికారులు ప్రతి రోజూ నివేదికలు పంపించాలని సీఎం ఆదేశించారు. కొనుగోళ్ల వ్యవహారంపై జిల్లా కలెక్టర్లు పూర్తి బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లు సాధారణ విధానాన్ని విడిచి మిషన్ మోడ్‌లో పని చేయాలని, కేవలం కార్యాలయాలకు పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటించాలని సీఎం ఆదేశించారు.

ప్రతికూల వార్తలపై వెంటనే స్పందించాలని, ప్రతి రోజు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి కొనుగోళ్ల పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. కొనుగోళ్ల అంశాన్ని తేలికగా తీసుకునే అధికారులపై వెంటనే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతిరోజూ వివిధ సమస్యలపై రైతులు రోడ్డెక్కుతున్న పరిస్థితి రావద్దని, రవాణా కోసం నిబంధనల ప్రకారం వాహనాలు ఇవ్వని ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీఎం ఆదేశించారు.

పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...

ఈ యాసంగి సీజన్‌లో తెలంగాణ ప్రభుత్వం రికార్డు స్థాయిలో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యాన్ని మాత్రమే నిర్దేశించిందన్నారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 25 లక్షల 78 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు.

ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల వద్ద 11 లక్షల 52 వేల టన్నుల ధాన్యం పెండింగ్‌లో ఉందన్నారు. రైతులకు కనీస మద్దతు ధర చెల్లింపుల కోసం ఇప్పటివరకు రూ. 3,873 కోట్లను బ్యాంకుల ద్వారా విడుదల చేసినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 18 కోట్ల 68 లక్షల గన్నీ సంచులను అందుబాటులో ఉంచామని, ఎటువంటి కొరత లేదని స్పష్టం చేశారు.

జిల్లా కలెక్టర్లు హమాలీలు, రవాణా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే ఫీడ్‌బ్యాక్ అందేలా వ్యవస్థ ఉండాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్లు పూర్తి బాధ్యత తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్నీ సంచులు, హమాలీలు, రవాణా వాహనాల కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు చెల్లింపులు వేగంగా జరిగేలా ట్యాబ్ ఎంట్రీలు వెంటనే పూర్తి చేయాలని సూచించారు.

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ...**

యాసంగి సీజన్‌లో భారీగా మొక్కజొన్న దిగుబడి వచ్చిందని, రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం, మొక్కజొన్న తెలంగాణలోకి రాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. అవసరమైన బందోబస్తు, విజిలెన్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. వర్షాల సూచనలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ కొనుగోళ్ల వేగాన్ని పెంచాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మాట్లాడుతూ...

రాష్ట్రంలో పెద్ద ఎత్తున మొక్కజొన్న కొనుగోళ్లు జరుగుతున్నాయని తెలిపారు. రాబోయే ఒక నెల అత్యంత కీలకమని, రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. యాసంగి సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 16 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరిగి, ఎకరానికి సగటున 25 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందన్నారు. మొక్కజొన్న కొనుగోళ్ల కోసం రాష్ట్ర మంత్రివర్గం రూ. 4,178 కోట్లను ఆమోదించిందని తెలిపారు.

ఇప్పటివరకు ప్రభుత్వం ద్వారా 8 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు జరగగా, ప్రభుత్వం కొనుగోళ్లు ప్రారంభించిన తర్వాత ప్రైవేట్ వ్యాపారులు కూడా అధిక ధరలకు మరో 6 లక్షల టన్నులు కొనుగోలు చేసినట్లు తెలిపారు. మొత్తం 14 లక్షల 90 వేల మెట్రిక్ టన్నుల నిల్వ అవసరం ఉండగా ఇప్పటికే 10 లక్షల టన్నుల నిల్వ సామర్థ్యాన్ని సిద్ధం చేసినట్లు చెప్పారు.అవసరమైన గన్నీ సంచులు అందుబాటులో ఉంచామని, అంతర్జాతీయ పరిస్థితుల కారణంగా సరఫరాలో కొంత అంతరాయం ఉన్నప్పటికీ ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులు స్వయంగా గన్నీ సంచులు తీసుకువస్తే డీబీటీ ద్వారా చెల్లింపులు చేస్తున్నామని పేర్కొన్నారు.

హమాలీలు, గన్నీ సంచులు, నిల్వ సామర్థ్యం అంశాలపై కలెక్టర్లతో నిరంతర సమన్వయం కొనసాగుతోందని తెలిపారు. హమాలీ చార్జీలను ఒక్కో సంచికి రూ. 8.50కు పెంచినట్లు చెప్పారు. అవసరమైన రవాణా వాహనాలను కూడా సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,

జిల్లాల్లో వరి ధాన్యం మరియు మొక్కజొన్న కొనుగోలు ఎలాంటి ఇబ్బంది పడకుండా సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ ఏర్పాటు చేయడం జరిగింది అని, దాన్ని రవాణాకు ఇబ్బంది కలగకుండా రవాణా మరియు పోలీస్ శాఖల సహకారంతో పర్యవేక్షిస్తున్నామని, అకాల వర్షం వస్తే ధాన్యం తడిసిపోకుండా టార్పాలిన్ లను అందుబాటులో ఉంచామని, హమాలీల కొరత లేకుండా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజ, పౌరసరఫరాల మేనేజర్ గోపికృష్ణ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, జిల్లా సహకార అధికారి వరలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపరాణి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శంకర్ నారాయణ, తూనీకలు కొలతల అధికారి శివరంజని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంజీవరాయ స్వామి దేవస్థానంలో హనుమ జయంతి వేడుకలు



**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్, మే 12:**

ఒంటిమిట్ట సంజీవరాయ స్వామి దేవస్థానంలో మంగళవారం హనుమజ్జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. హనుమంతుడి జన్మోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించారు.

తెల్లవారుజాము నుంచే భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి సంజీవరాయ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. "జై శ్రీరామ్", "జై హనుమాన్" నినాదాలతో ఆలయ పరిసరాలు మారుమోగిపోయాయి.

ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమైన కార్యక్రమాలు అభిషేకాలు, అర్చనలు, హనుమాన్ చాలీసా పారాయణం, వడమాల సమర్పణ, తదితర పూజా కార్యక్రమాలు కొనసాగాయి. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. భక్తులు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. కొందరు భక్తులు కుటుంబ సమేతంగా వచ్చి స్వామివారికిబెల్లం,వెన్న,ఆకుపూజలుసమర్పించారు. హనుమజ్జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. మహిళలు, చిన్నారులు, యువత భారీ సంఖ్యలో పాల్గొనడం విశేషంగా నిలిచింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

తాగునీరు,క్యూలైన్లు,పార్కింగ్‌వంటి సదుపాయాలను అందుబాటులో ఉంచారు.

ఈ సందర్భంగా పలువురు భక్తులు మాట్లాడుతూ సంజీవరాయ స్వామిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. హనుమంతుడు భక్తికి, బలానికి, ధైర్యానికి ప్రతీక అని పేర్కొన్నారు.

ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడిన ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. శ్రీరామ భజనలు, హనుమాన్ కీర్తనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. హనుమజ్జయంతి వేడుకలతో ఒంటిమిట్ట ప్రాంతం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

H.O. Mobile : 9494184136
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# జిల్లాలో చేపట్టిన జలధార పనులు, సాగునీటి వనరులు, ఉద్యాన పంటలపై ప్రత్యేక దృష్టితో వేగవంతంగా పనులు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ క్షేత్రస్థాయి పర్యటన

**జనసముద్రం న్యూస్, మదనపల్లి /పీలేరు, మే 12:**

అన్నమయ్య జిల్లా అభివృద్ధి, రైతాంగ సంక్షేమం, సాగునీటి వనరుల బలోపేతం లక్ష్యంగా చేపట్టిన పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు.

ఇరిగేషన్, డ్వామా, ఉద్యానవన, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులతో కలిసి మంగళవారం పీలేరు నియోజకవర్గంలో విస్తృతంగా క్షేత్రస్థాయిలో కలెక్టర్ పర్యటించి పలు అభివృద్ధి పనులను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు.

**జలధారజలహారతి పనుల పరిశీలన**

పీలేరు మండలం రేగల్లు పంచాయతీ కమ్మపల్లి వద్ద ఉన్న గొలుసుకట్టు చెరువులకు సంబంధించిన అమ్మ చెరువు బోడిగుట్ట నుంచి వచ్చే ఫీడర్ ఛానల్ ఉపాధి హామీ పనులను కలెక్టర్ పరిశీలించారు.

ఈ గొలుసుకట్టు చెరువుల ద్వారా దాదాపు ఆరు చెరువులు నిండే అవకాశముందని అధికారులు వివరించారు.

అలాగే బాలంవారిపల్లి పంచాయతీ గుర్రంవారిపల్లె వద్ద కొత్తనకుంట నుంచి సెట్టిగుంటకు వచ్చే ఫీడర్ ఛానల్ పనులను పరిశీలించి, పనులు నాణ్యతతో, నిర్దేశిత కాలపరిమితిలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

**అగ్రహారం చెరువుకు అభివృద్ధి చర్యలు**



అగ్రహారం గ్రామంలో ఉన్న చెరువును కలెక్టర్ పరిశీలించారు. చెరువు అభివృద్ధికి అవసరమైన పనులను గుర్తించి వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.

**అడవిపల్లి రిజర్వాయర్ పరిశీలన**

తదుపరి కె.వి.పల్లి మండలంలోని అడవిపల్లి రిజర్వాయర్‌ను కలెక్టర్ సందర్శించారు. పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో హెచ్ఎన్ఎస్ఎస్ పనులు పూర్తి చేయడానికి అవసరమైన కార్యాచరణను ప్రణాళికాబద్ధంగా వేగవంతం చేయాలని స్పష్టం చేశారు.

**మామిడి, టమాటా తోటల పరిశీలన**

పీలేరు మండలం రేగల్లు గ్రామపంచాయతీ పరిధిలో రైతులు సాగు చేస్తున్న ఉద్యాన పంటలను కలెక్టర్ పరిశీలించారు. రైతు శ్రీకాంత్ రెడ్డి సాగు చేస్తున్న 15 ఎకరాల మామిడి తోటను సందర్శించి, పండ్ల రక్షణ కోసం ఏర్పాటు చేసిన కవర్లను పరిశీలించారు. దిగుబడి, మార్కెట్ ధరలు, సాగు పరిస్థితులపై రైతుతో మాట్లాడారు. ఇతర రైతులు కూడా ఈ విధానాన్ని అనుసరించేలా అవగాహన కల్పించాలని ఉద్యానవన శాఖ అధికారులకు సూచించారు.

అనంతరం రైతు కుమార్ నాయుడు సాగు చేస్తున్న టమాటా తోటను పరిశీలించి, పంట యాజమాన్యం, చీడపీడల నివారణ, ఎరువుల వినియోగం, దిగుబడి అంశాలపై వివరాలు తెలుసుకుని అధికారులకు పలు సూచనలు చేశారు.

**ఆధునిక సాగు పద్ధతులు అనుసరించాలి**

ఈ సందర్భంగా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ..., రైతులు ఆధునిక సాగు విధానాలు, సేంద్రీయ ఎరువుల వినియోగం, డ్రిప్ ఇరిగేషన్ వంటి నీటి పొదుపు పద్ధతులను అనుసరించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సబ్సిడీ, పంటల బీమా, ఉద్యాన అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకొని అధిక ఆదాయం పొందాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఈ విటల్ ప్రసాద్, రిటైర్డ్ ఎస్ఈ వెంకటరామయ్య, డ్వామా పీడీ వెంకటరత్నం, ఉద్యానవన శాఖ అధికారి సుభాషిణి, డీపీఓ రాధమ్మ, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# పశు నీటి తొట్టికి నీటి వసతి కల్పించాలి

**ఒంటిమిట్ట , జనసముద్రం న్యూస్, మే 12:**

ఒంటిమిట్ట పశువైద్యశాలలో ఏర్పాటుచేసిన పశు నీటి తొట్టికి నీటి వసతి కల్పించాలని ఒంటిమిట్ట పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ఉమ అధికారులకు విజ్ఞప్తి చేశారు. 2014 సం..అప్పుడు ఇక్కడ ఉపాధి హామీ పథకం కింద పశువులు నీళ్లు తాగే నీటి తొట్టిని నిర్మించడం జరిగింది. అది ఒంటిమిట్ట పంచాయతీకి సంబంధించిన నీళ్లతోటి అప్పుడు హాస్పిటల్ పరిధిలో దాన్ని నిర్మించడం జరిగింది. నీళ్ల వసతి కూడా ఏర్పాటుచేసి ఉన్నారు కాని కాలక్రేమేన నీటి వసతి లేకుండా పోయిందన్నారు. అలాగే దాన్ని డస్ట్ బిన్ లాగా కూడా వాడేసినారు. ప్రస్తుతం2022 నుండి నేను సహాయ సంచాలకులు గా పనిచేస్తూ మీటింగ్స్ లో. ఆర్డబ్ల్యూఎస్ అధికారులను,సర్పంచులను,నీటి వసతి కల్పించవలసింది గా కోరడం జరిగినది. స్వయం నిధులతో నీటి వసతి కల్పిస్తే పశువులకు బాగుంటుందనే ఉద్దేశంతో నీళ్లతోటినీ శుభ్రపరచడం జరిగింది. ఇక్కడ కానుక చెట్లు ఉండడం వల్ల,దాదాపుగా 10 నుంచి 14 పశువులు రోజు అక్కడ సేద తీరుతూ ఉంటాయి. ఆర్డబ్ల్యూఎస్



అధికారులను, అలాగే ఇప్పుడు స్పెషల్ ఆఫీసర్స్ ఒంటిమిట్ట వారిని కూడా అడగడం జరిగింది దానికి ఏదైనా నీటి వసతి కల్పించినట్లయితే ఇప్పుడు అత్యధిక ఉష్ణోగ్రత మన ఒంటిమిట్టలోనే నమోదు అవుతుంది , నోరులేని మూగజీవాలకు మనం నీటి వసతిని కల్పించినట్లయితే బాగుంటుందని కోరుకుంటూ ఉన్నాను అలాగే దగ్గరలో కూడా పైపు లైన్స్ వెళుతున్నాయి గతంలో అయితే జడ్పీ స్కూల్ నుంచి పైప్ లైన్ లాగినట్లు నాకు గుర్తుంది . కాబట్టి సమ్మర్ అయిపోయిన తర్వాత మనం ఏమైనా చేసినా కూడా ప్రయోజనం ఉండదు .కాబట్టి నీటి వసతిని కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ వారిని కోరుకుంటున్నాను. మేము చిన్న చిన్న బకెట్లలో నీళ్లు వాటికి పెట్టడం జరుగుతోంది కానీ అన్ని పశువులకు దాహార్తి తీర్చాలంటే

నీటి వసతి ఉంటేనే బాగుంటుందని మరి నీటి వసతి కల్పించాల్సిందిగా గ్రామ ప్రజలు కూడా అధికారులను కోరుకుంటూ ఉన్నాను.వేసవి లో పశు వు లకు నీడ,నీటివసతి ఎంతో అవసరం.పశువులు ఎండపడక మునుపే మేపు కు వెళ్ళి 10 కి ఇల్లు చేరాలి అలాగే సాయంకాలం4 నుండి 6 గంటల వరకు .

జాగర్తలు తప్పని సరిగా పాటించాలి.వానలు,పిడుగు పడే అవకాశం ఉన్నప్పుడు మేపు కోసం బయటికి వదలకుండా ఇంటివద్దనే మేపు వేసుకోవాలి.జాగర్తలు పాటిస్తూ పశుసంపదను కాపాడుకోవాలని డాక్టర్. వై. ఉమ ,సహాయ సంచాలకులు, పశుసంవర్ధక శాఖ,ఏరియా పశువైద్య శాల ఒంటిమిట్ట వారు సూచించారు.

# ప్రజలకు మంచి చేయాలనే ఆలోచనతో విధులు నిర్వహించండి : జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్ల

- ప్రజా సమస్యల పరిష్కారమే ఉద్యోగుల ప్రధాన బాధ్యత
- ప్రస్తుత వేగవంతమైన సమాజంలో చిన్న తప్పు చేసినా ప్రజల్లో దోషులుగా నిలబడే పరిస్థితి
- పదోన్నతులు పొందిన వీఆర్వోలకు కలెక్టర్ ప్రేరణాత్మక సందేశం
- రికార్డు స్థాయిలో 110 మంది సచివాలయాల వీఆర్వోలకు గ్రేడ్-2 నుంచి గ్రేడ్-1 వీఆర్వోలుగా పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు అందజేసిన కలెక్టర్



**నెల్లూరు, మే 12 : జనసముద్రం జిల్లా ప్రతినిధి**

ప్రజలకు మంచి చేయాలనే ఆలోచనతో ప్రతి ఉద్యోగి విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్ల పిలుపునిచ్చారు.

మంగళవారం ఉదయం నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లావ్యాప్తంగా వీఆర్వో గ్రేడ్-2 నుంచి గ్రేడ్-1కు పదోన్నతులు పొందిన 110 మంది సచివాలయాల వీఆర్వోలకు జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్ల, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్ఓ విజయ్ కుమార్ నియామక ఉత్తర్వులను అందజేశారు.

పదోన్నతులు కల్పిస్తూ పోస్టింగ్‌లు కేటాయించిన సందర్భంగా కలెక్టర్ వీఆర్వోలకు ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు. పలు సమస్యలతో తమ వద్దకు వచ్చే ప్రజలను గౌరవించి, వారి సమస్యలను పరిష్కరించేందుకు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. విధులను క్రమశిక్షణతో నిర్వహిస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు

విధుల్లో ఎటువంటి అక్రమాలకు పాల్పడకుండా నిజాయితీగా, పారదర్శకంగా ప్రజలకు సేవ చేయాలని కలెక్టర్ హితవు పలికారు. ప్రస్తుతం వేగవంతమైన సమాజంలో చిన్న తప్పు చేసినా వెంటనే ప్రజల్లో దోషులుగా నిలబడే పరిస్థితి ఉందని, సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం జరిగి సమాజం తక్కువగా చూసే పరిస్థితులు వస్తాయని పేర్కొన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను పాటిస్తూ ప్రజలకు మేలు చేయడమే అంతిమ లక్ష్యంగా ప్రతి ఉద్యోగి పనిచేయాలని అన్నారు. "మన వంతుగా సమాజానికి కొంత మంచి చేశామనే సంతృప్తి కలిగితేనే మన ఉద్యోగానికి న్యాయం చేసినట్టవుతుంది" అని కలెక్టర్ పేర్కొన్నారు.

వీఆర్వోలు ప్రజలతో నేరుగా సంబంధాలు కలిగి ఉంటారని, వారికి ప్రభుత్వ పరంగా అవసరమైన సహాయ సహకారాలు అందించడం బాధ్యతగా భావించాలని సూచించారు.

ఈ సందర్భంగా ఒకే విడతలో 110 మందికి పదోన్నతులు కల్పించిన జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓలకు వీఆర్వోలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సచివాలయ వీఆర్వోలకు తొలిసారిగా పదోన్నతులు కల్పించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీనివాసులు, తాసిల్దార్ డానియల్ పీటర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ బ్యాంక్ డైరెక్టర్గా వెంకటేశ్వరరావు

**నరసాపురం మే 12 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి దనుంజయ్**

పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం కర్ణి భక్తుల సంఘం అధ్యక్షులు మరియు నర్సాపురం తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షులు అయినటువంటి సమతం వెంకటేశ్వరరావు కు తెలుగుదేశం పార్టీ తరుపున. అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ గా నియమించి నందుకు గా ఆయనను వారి తిరుమల రడీమెడ్ బట్టల షాపు సగస్టులు అందరూ కలసి నర్సాపురం దేవాంగ సంక్షేమ సంఘం సభ్యులు ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రత్న కుమార్, నాగేశ్వరరావు, తాతాజీ, వేణుధర్, సూరిబాబు, ఆనంద్ కుమార్, నల్లా ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**దొనకొండ మే 12 జనసముద్రం :**



మండల కేంద్రంలో ని విరాట్ నగర్ లో గల శ్రీ ఆనంద ఆశ్రమంలో వైశాఖ బహుళ దశమి హనుమత్ జయంతి సందర్భంగా శ్రీ ఆనంద ఆశ్రమంలో వేంచేసియున్న శ్రీ అభయాంజనేయ స్వామి వారికి ఆశ్రమ అర్చకులు మణిబాబు శర్మ గారిచే ఉదయం 6 గంటల నుండి పంచామృత అభిషేకాలు ప్రత్యేకంగా అలంకరనలు చేసి ఆకు పూజలు హనుమ అష్టోత్తర శతనామావళి పూజలు హనుమత్ వ్రతం నిర్వహించి మహా నైవేద్యాలు సమర్పించి మంగళ హారతులు ఇచ్చారు తదనంతరం దొనకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం నుండి హనుమత్ శోభాయాత్ర మోటార్ సైకిల్ ర్యాలీగా భారీ సంఖ్యలో యువత జైశ్రీరామ్ జై హనుమాన్ అంటూ నామస్మరణతో ఆశ్రమం మారుమ్రోగింది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు వచ్చిన భక్తులకు మాడిశెట్టి ప్రకాష్ రావు రమేష్ గార్లు వడపప్పు పానకం మజ్జిగ అందజేశారు తదనంతరం బైరానంద స్వామి అన్నదానం నిర్వహించారు.

# మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కలిసిన టిడిపి నాయకులు



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మే 12:**

పులివెందుల నియోజవర్గం చక్రాయపేట మండలం గండి క్షేత్రానికి విచ్చేసిన దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కలిసిన రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆదేశాల మేరకు మంగళవారం రాజంపేట తెలుగుదేశం పార్టీ నాయకులు జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి,సీనియర్ నాయకులు బొబ్బిలి రాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు .

హనుమాన్ జయంతి సందర్భంగా గండి క్షేత్రంలో శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది..

ఒంటిమిట్ట టిడిపి నాయకులు కొన్ని అంశాలపై చర్చించడం జరిగింది. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు

ఈ కార్యక్రమంలో కడప జిల్లా అధ్యక్షుడు చదివిరాళ్ల భూపేష్ రెడ్డి ,జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ,బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ,జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి,సీనియర్ నాయకులు బొబ్బిలి రాయుడు, పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కంభంపాడు గ్రామంలో పోలీసుల తనిఖీలు

**జనసముద్రం న్యూస్ ,**
**పల్నాడు జిల్లా ప్రతినిధి ,మే 12**

మాచర్ల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కంభంపాడు గ్రామంలో పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గురజాల డీఎస్పీ ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఉదయం 6:00 గంటల నుండి 8:00 గంటల వరకు కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారులి

**ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారి వివరాలు:**

సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు 1
సబ్ ఇన్‌స్పెక్టర్లు 3
మరియు 30 మంది సిబ్బంది పాల్గొన్నారు.

కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమంలో సరైన పత్రాలు లేని టూ వీలర్ వాహనాలనుస్వాధీనంచేసుకున్నారు.

బైకులు 28
అదేవిధంగా అనుమానాస్పదంగా ఉన్న మారణాయుధాలను
కొడవళ్లు 5
గడ్డపారులు 5
కత్తులు 6
కూడా స్వాధీనం చేసుకున్నారు.



కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమం అనంతరంగు రజాలడీఎస్పీ ప్రజలతో మాట్లాడి, మత్తు పదార్థాలు, రోడ్డు ప్రమాదాలు, క్రికెట్ బెట్టింగ్ మరియు ప్యాక్షన్‌గొడవలకుసంబంధించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

సీజ్‌చేసినవాహనాలకుసంబంధించిన సరైన పత్రాలు ఉంటే చూపించి వాహనాలను తీసుకువెళ్లవచ్చని తెలియజేశారు.

# కొండలమ్మను దర్శించుకుని డీఎస్పీ శ్రీనివాస్.



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజవర్గం**
**ప్రతినిధి సుబ్రహ్మణ్యం. మే.12.**

మండలంలోని వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారిని గుడివాడడీఎస్పీశ్రీనివాస్‌మంగళవారందర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆయన పేరిట ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆయన్ను ఆలయ ఈఓ ఆకుల కొండలరావు శేషవస్త్రంతో సత్కరించి శ్రీ అమ్మవారిచిత్రపటంమరియుప్రసాదములు అందజేశారు. వీరి వెంట గుడివాడ రూరల్ సీఐ సోమేశ్వరరావు, గుడ్లవల్లేరు ఎస్సై సత్యనారాయణ, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# పలు శంకుస్థాపన కార్యక్రమల్లో పాల్గొన్న నాయకర్, రామరాజు

**నరసాపురం,మే12,జనసముద్రం**
**పశ్చిమగోదావరిజిల్లా ప్రతినిధి ధనుంజయ్**



పశ్చిమగోదావరిజిల్లా నరసాపురం నియోజకవర్గం లో ప్రభుత్వ విప్ నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ మరియు నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు నరసాపురం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

సీతారామపురం సౌత్‌లో అడబాల వారి తోట సమీపంలోని రామాలయం వద్ద నిర్మించనున్న కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేశారు. అనంతరం చామకూరిపాలెం గ్రామంలో, చామకూరిపాలెం నుండి ఎల్.బి.చర్లకు వెళ్లే రెండు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. తదుపరి వేములదీవి వెస్ట్‌లో విద్యుత్ ఉప కేంద్ర నిర్మాణానికి శంకుస్థాపన చేసి, గ్రామాభివృద్ధి మరియు మౌలిక సదుపాయాల బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతున్నాయని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర మత్స్యకారుల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దరాజు, నరసాపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వాతాడి ఉమా మహేశ్వరరావు, మరియు సీతారామపురం సౌత్, చామకూరిపాలెం, వేములదీవి వెస్ట్ గ్రామాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జంపన జగన్నాధరాజు, కొండవీటి వెంకటేశ్వరరావు, వడ్డీ ముక్తేశ్వరావు, మరియు ఆకన సుబ్రహ్మణ్యం, అడబాల నాగ మురళి కృష్ణ, కొండవీటి నరసింహారావు, కొల్లాటి శివ కృష్ణ, నాగిడి రాంబాబు, సంబంధిత ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజలు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా హనుమజ్జయంతి వేడుకలు







**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజవర్గ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. మే.12.**


మండలంలోని మామిడికోళ్లలోని శ్రీ ఆంజనేయ స్వామివారి దేవస్థానంలో హనుమజ్జయంతి వేడుకలను వైఎస్సార్ సీపీ రాష్ట్ర లీగల్ సెల్ మాజీ కన్వీనర్, సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది చిత్తర్వు నాగేశ్వరరావు, రాజ్యలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో మంగళవారం వైభవోపేతంగా నిర్వహించారు. స్వామివారికి క్వాలిటీ ఫీడ్స్ అధినేత కోగంటి ఆంజనేయులు ప్రత్యేక పూజలను చేపట్టారు. వందలాది మంది అన్నసమారాధన కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ కార్యక్రమాన్ని చిత్తర్వు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వస్త్రదానం చేపట్టారు. కార్యక్రమంలో డాక్టర్ చిత్తర్వు మధు, హైకోర్టు ప్రముఖ న్యాయవాది చిత్తర్వు రఘు, మాజీ సర్పంచి కొత్తూరి లక్ష్మీనారాయణ, కొండలమ్మ ఆలయ తొలి చైర్మన్ తాళ్లూరి మాధవ్, వైఎస్సార్ సీపీ నేతలు మిరియాల రాజేంద్రప్రసాద్(ఎంఆర్పీ), చావా నాగేశ్వరరావు,బద్రినాథ్, కమల, కిశోర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే అంగలూరులోని ప్రధాన సెంటర్‌లోని ఆంజనేయ స్వామివారి ఆలయం వద్ద కమిటీ వారు అఖండ అన్నసమారాధన కార్యక్రమాన్ని వేలాది మందికి నిర్వహించారు.

గుడ్లవల్లేరు తహసీల్దార్ కార్యాలయ సమీపంలోని ఆంజనేయ స్వామి, బస్టాండ్ సెంటర్ ఆంజనేయ స్వామి, సత్యనారాయణ స్వామివారి ఆలయంలో హనుమంతునకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. జిల్లా లయన్స్ మాజీ గవర్నర్ వైపీసీ ప్రసాద్ దంపతుల సేవలను కొనియాడుతూ ఈ సందర్భంగా ఘన సన్మానం చేశారు. మండలంలోని దోకిపర్రు మహాక్షేత్రంలో హనుమజ్జయంతిని పురస్కరించుకుని ఆంజనేయ స్వామివారికి విశేషాభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలను చేపట్టారు. భక్తులెల్లరూ విచ్చేసి స్వామివారి అన్న ప్రసాదాలను స్వీకరించారు.

# హనుమాన్ జయంతి సందర్భంగా కుక్కునూరు మండలంలో భారీ బైక్ ర్యాలీ..!







- అధిక సంఖ్యలో పాల్గొన్న హిందూ బంధువులు...
- హనుమాన్ ధైర్యానికి, విజయానికి ప్రతీక.

**కుక్కునూరు, ది. 12.05.2026, జనసముద్రం ప్రతినిధి మణికంఠ.**

హనుమాన్ జయంతి నీ పురస్కరించుకొని కుక్కునూరు మండల కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ముందుగా కుక్కునూరు మండలంలో ఉన్నటువంటి హనుమాన్ దేవాలయాల్లో భక్తులు అందరూ అభిషేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. తదనంతరం కుక్కునూరు మండలంలో కుక్కునూరు గ్రామంలో గల అతి పురాతన రామాలయం నుండి కిష్టారం గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయం వరకు సుమారు మూడు కిలోమీటర్ల మేర వందలాది బైకులపై భక్తులు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈరోజు కుకునూరు మండల కేంద్రం అంతా జైశ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో మారుమోగింది. భారీ డీజే లు, బజరంగ్ పాటలతో మండల కేంద్రం అంతా మారు మోగింది. హనుమాన్ ధైర్యానికి, విజయానికి ప్రతీక అని భక్తులు కొనియాడారు.

ఈ కార్యక్రమంలో కుక్కునూరు మండలంలో గల అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు, హిందూ ధార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు, హిందూ బంధువులు గ్రామ ప్రజలు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కూటమి నాయకులు పులిహోర వితరణ చేయడం జరిగింది. హిందూ ధార్మిక సంఘాల వారు అన్ని ద్విచక్ర వాహనాలకు జెండాలు ఏర్పాటు చేయడం జరిగింది.

# హనుమాన్ జయంతి సందర్భంగా బేడీ ఆంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజలు



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు, కర్రిదుర్గారెడ్డి, మే:12**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో తూర్పు తిరుమలగా విరాజిల్లుతున్న గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో కొలువైన ఎత్తయిన ఏక శిలా మూర్తి బేడీఆంజనేయ స్వామివారికి హనుమజ్జయంతి సందర్భంగా కరకుదురు వైఖానస పీఠాధీశులుశ్రీశ్రీశ్రీవాడపల్లిగోపాలచార్యదీక్షితులుగారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అభిషేకములు ఆలయ కమిటీ వారు నిర్వహించి, భక్తులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం మహా అన్నప్రసాద వితరణ చేశారు.

అనపర్తి, రామవరం గ్రామాలలో శాసన సభ్యులు నల్లమిల్లిరామకృష్ణారెడ్డి దంపతులు, మాజీ శాసనసభ సభ్యులు,సత్తి సూర్యనారాయణరెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలునిర్వహించారు.

ఈఅధ్యాత్మిక కార్యక్రమాలలో హిందూ ధర్మ ప్రచార భక్త మండలి సమన్వయ కర్త నల్లమిల్లి వేంకటరామారెడ్డి పాల్గొని దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఈ సందర్భంగా గ్రామభక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో సుందరకాండ, హనుమాన్ చాలీసా పఠనం చేశారు.

# జిల్లాలో ఈనెల 21 నుండి ఇంటర్మీడియట్ 25 నుంచి 10వ తరగతి సప్లమెంటరీ పరీక్షలు, పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా రెవెన్యూ అధికారి విజయకుమార్

**నెల్లూరు, మే 12, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

నెల్లూరు మంగళవారం కలెక్టరేట్‌లోని డిఆర్ఓ వారి ఛాంబర్ లో ఇంటర్, పదోతరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలపై సంబంధిత అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణకు విధులు కేటాయించిన అధికారులందరూ ఎటువంటి లోటుపాట్లు లేకుండా పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని సూచించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా జరిగే విధంగా, అలాగే ప్రథమచికిత్స కేంద్రాలను ఏర్పాటుచేయాలని సూచించారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్న దృష్ట్యా ప్రతి పరీక్షా కేంద్రంలో తాగునీటి వసతి సౌకర్యం కల్పించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద తగిన పోలీస్ బందోబస్తు 144 సెక్షన్ ఏర్పాటు చేయాలన్నారు. ఆర్టీసీ అధికారులు పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకునేలా బస్సులను నడపాలని సూచించారు. పోలీసు, రెవెన్యూ, మెడికల్, విద్యుత్ తదితర శాఖల అధికారులు విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలను నిర్వహించేందుకు సన్నద్ధం కావాలన్నారు.



ఇంటర్మీడియట్ అధికారి వరప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 21 నుంచి జూన్ 4వ తేదీ వరకు జిల్లాలో 66 పరీక్షా కేంద్రాల్లో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరాలకు సంబంధించి 28693 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. పరీక్షలకు సంబంధించి విద్యార్థులకు ఏమైనా సందేహాలు ఉంటే కంట్రోల్ రూమ్ నెంబర్ 0861-2320312 నెంబర్ లో సంప్రదించాలని ఆయన సూచించారు. జిల్లా విద్యాశాఖాధికారి ఆర్ బాలాజీ రావు మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 25 నుంచి జూన్ 4వ తేదీ వరకు వరకు పదోతరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. మొత్తం 31 సెంటర్లలో 4124 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు చెప్పారు. అలాగే ఈనెల 25 నుంచి జూన్ 1వ తేదీ వరకు ఏపి ఓపెన్ స్కూల్ ఇంటర్, టెన్త్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షల నిర్వహణకు చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలెటర్లు, పరీక్షల తనిఖీ బృందాలను నియమించినట్లు చెప్పారు.

ఈ సమావేశంలో ఆర్ఐవో వర ప్రసాద్ రావు, డిఇఓ ఆర్ బాలాజీ రావు, మున్సిపల్, విద్యుత్, మెడికల్ అండ్ హెల్త్, పోలీసు, ఆర్ టి సి అధికారులు పాల్గొన్నారు.



# రూ.1.5కోట్ల పొడి చెత్త మిషన్ దిగుమతి

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. మే.12.**

మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఏరియాలో గల చెత్త సంపద కేంద్రానికి స్వచ్ఛభారత్ మిషన్ కింద రూ. 1.5కోట్లతో పొడి చెత్తకు సంబంధించిన మిషన్‌ను మంగళవారం దిగుమతి చేశారు. ఈ మిషన్‌ను గుడ్లవల్లేరులో ఏర్పాటు చేసేందుకు దిగుమతి చేసినట్లు ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ పేర్కొన్నారు. గ్రామ కార్యదర్శి ఏజేఎల్ నరసింహారావు, సిబ్బంది ఉన్నారు.

# కొత్త హంగులతో లీలామహల్ 14న పునః ప్రారంభం

## మాగుంట ఆదిత్య రెడ్డి.




**నెల్లూరు, మే 12, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరులో 75 సంవత్సరాలుగా సింహపురి ప్రజలను, ఎన్నో చిత్రాలను ప్రచురించి సింహపురి ప్రజల అభిమాన థియేటర్ గా పేరుగాంచిన లీలామహల్ థియేటర్ ను మే 14 వ తారీకు ఘనంగా పున ప్రారంభించనున్నట్లు, నిర్వాహకులు మాగుంట ఆదిత్య రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఈనెల 14వ తారీకు నుంచి హీరో సూర్య సినిమాతో లీలామహల్ థియేటర్ను కొత్త హంగులతో పునః ప్రారంభిస్తున్నామని, ప్రభుత్వం నిర్ణయించిన ధరలతో 250 ప్లస్ జీఎస్టీ గా టిక్కెట్ల ధరలను నిర్ణయించినట్లు తెలియజేశారు. 216 సీట్ల కెపాసిటీతో, పెద్ద స్క్రీన్ తో సింహపురి ప్రజలను అలరించబోతున్నామని తెలియజేశారు. మొత్తం 5 షోలకు తమకు అనుమతులు ఉన్నట్లు తెలిపారు. త్వరలో రెస్టారెంట్ ను కూడా ఏర్పాటు చేస్తామని, థియేటర్కు వచ్చిన వారికి ఎటువంటి పార్కింగ్ సమస్యలు లేవని, 25 కార్ల వరకు పార్కింగ్ చేసుకునే అవకాశం ఉందని, మీ పిల్లలని, కుటుంబ సభ్యులను అలరించడానికి ఈనెల 14వ తారీకు మీ ముందుకు రానున్న లీలామహల్ థియేటర్ ను సింహపురి ప్రజలందరూ ఆదరించాలని కోరారు.

# నేడు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అధ్యక్షతన సమీక్ష ఏర్పాట్లు పరిశీలించిన టీడీపీ నేతలు.

**నెల్లూరు, మే 12, జన సముద్రం జిల్లా ప్రతినిధి**

ఈ నెల 27, 28, 29 తేదీల్లో కోవూరు నియోజకవర్గం రాచర్లపాడు వద్ద నిర్వహించనున్న మహానాడు పండుగ ఏర్పాట్లను. సీఎం ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, ఏపీ ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి లు పరిశీలించారు. ఈ సందర్భంగా బుధవారం టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు అధ్యక్షతన జరగనున్న సమీక్ష సమావేశ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మహానాడు లేఔట్ ను పరిశీలించి, సమీక్షించి నేతలు పలు సలహాలు సూచనలు జారీ చేశారు.

# అంగన్వాడి కేంద్రంలో కిషోరి వికాసం కార్యక్రమం





**అర్ధవీడు, మే 12 (జన సముద్రం న్యూస్)**

మార్కాపురం జిల్లా గిద్దలూరు నియోజకవర్గ పరిధిలోని అర్ధవీడు గ్రామంలోని మైనార్టీ అంగన్వాడి కేంద్రంలో మంగళవారంకిషోరివికాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామం, పాఠశాల మరియు సమాజంలో బాలికలు ఎదుర్కొనే వ్యక్తిగత, సామూహిక అవసరాలు, సవాళ్లపై అవగాహన కల్పించారు. కిషోరి బాలికలు తమ సమస్యలను ధైర్యంగా వ్యక్తపరచడం, ఆరోగ్యం, విద్య, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలపై చైతన్యంపెంపొందించుకోవాల్సినఅవసరాన్నివివరించారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, కిషోరి బాలికలు పాల్గొన్నారు.

# నేడు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అధ్యక్షతన సమీక్ష ఏర్పాట్లు పరిశీలించిన టీడీపీ నేతలు.

**నెల్లూరు, మే 12, జన సముద్రం జిల్లా ప్రతినిధి**

ఈ నెల 27, 28, 29 తేదీల్లో కోవూరు నియోజకవర్గం రాచర్లపాడు వద్ద నిర్వహించనున్న మహానాడు పండుగ ఏర్పాట్లను. సీఎం ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, ఏపీ ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి లు పరిశీలించారు. ఈ సందర్భంగా బుధవారం టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు



అధ్యక్షతన జరగనున్న సమీక్ష సమావేశ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మహానాడు లేఔట్ ను పరిశీలించి, సమీక్షించి నేతలు పలు సలహాలు సూచనలు జారీ చేశారు.

# ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి కెవి సుబ్బమ్మ





**జన సముద్రం న్యూస్ మే 13 పుల్లలచెరువు.**

ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అంగన్వాడి సూపర్వైజర్ కె.వి సుబ్బమ్మ అన్నారు. కిషోర వికాసం కార్యక్రమంలో భాగంగా సచివాలయం1 లో మంగళవారం సూపర్వైజర్ కెవి సుబ్బమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కిశోర బాలికలు, యువ బాలురులకు ఆరోగ్య పరిరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత పోషకాహారం ప్రాముఖ్యతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ కెవి సుబ్బమ్మ మాట్లాడుతూ కిషోర్ బాలికలలో అత్యధికంగా కనిపిస్తున్న రక్తహీనత( అనిమియా ) సమస్యపై ప్రత్యేకంగా చర్చించారు. రక్తహీనత వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, బలహీనత, చదువుపై ప్రభావం, భవిష్యత్తులో కలిగే ఆరోగ్య సమస్యల గురించి వివరించారు. ఐరన్ సమృద్ధిగా ఉండే ఆకుకూరలు, పప్పు ధాన్యాలు, గుడ్లు, పండ్లు, వంటి పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అలాగే బాలికలు మె నెస్ ( పీరియడ్స్ ) సమయములో పాటించవలసిన వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. పీరియడ్స్ సమయంలో భయాలు, అపోహలకు లోను కాకుండా ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సూపర్వైజర్ కెవి సుబ్బమ్మ, మండల విద్యాధికారి 2 ఎం జె ఇందిరా ప్రసాద్, ఏపిఎం వెంకటయ్య, పంచాయతీ అధికారి శ్రీకాంత్, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# హనుమాన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహణ





**రాయచోటి జనసముద్రం న్యూస్ మే 12**

హనుమాన్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం అన్నమయ్య జిల్లా రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని మాసాపేట కడపరోడ్డులో లక్షుంబావి సమీపంలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు

ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ టీడీపి అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారులి

ఈ సందర్భంగా ఆలయంలో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. రామనామ స్మరణతో ఆలయ పరిసరాలు భక్తితో మారుమోగాయి.

ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో ఆలయ అర్చకులు ప్రసాద్ బాబు ని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే ఆలయ కమిటీ సభ్యులు ప్రసాద్ బాబు గారికి ఆత్మీయ స్వాగతం పలికి శాలువా, గజమాలతో ఘనంగా సన్మానించారు

# హనుమజ్జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

**జనసముద్రంన్యూస్, యమాచర్ల మండలం, మే12 ;**

పల్నాడు జిల్లా మాచర్ల మండలంలోని జమ్మలమడక గ్రామంలో వెలిసియున్న శ్రీ సీతారామస్వామి వారి దేవాలయం మరియు పాటిమీద వెలిసియున్న శ్రీ అభయాంజనేయస్వామి దేవస్థానం నందు హనుమాన్ జయంతి సందర్భంగా మంగళవారం మాచర్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. ఆయన వెంట పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.





# గురుకుల పార్ట్‌టైమ్ టీచర్ల పెండింగ్ వేతనాల కోసం ఎమ్మెల్సీ కి వినతి



**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి , మే 12:**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పార్ట్‌టైమ్ టీచర్లు తమ పెండింగ్ వేతనాల మంజూరు కోసం కృష్ణ–గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గుంటూరు పట్టణంలోని ఎమ్మెల్సీ నివాసంలో ఈ సోమవారం జరిగిన కార్యక్రమంలో, గురుకుల పార్ట్‌టైమ్ టీచర్ల రాష్ట్ర అధ్యక్షుడు దైద చిన బాబు ఆధ్వర్యంలో సుమారు 1800 మంది పార్ట్‌టైమ్/గెస్ట్ టీచర్ల ప్రతినిధులు పాల్గొన్నారు. మార్చి, ఏప్రిల్ నెలల వేతనాలు మంజూరు చేయాలని, సమ్మర్ క్యాంపు ల్లో పనిచేసిన టీచర్లకు జీతాలు విడుదల చేయాలని వారు కోరారు.


ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ స్పందిస్తూ, శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామితో ఫోన్‌లో మాట్లాడి, సాధ్యమైన త్వరలో వేతనాలు మంజూరు అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రెసిడెంట్ దైద చినబాబు, పుష్పరాజు, కిరణ్, మాథ్యూస్, ఝాన్సీగ భాస్కరరావు, శైలేంద్ర, సరళ, ఉష తదితరులు, అధిక సంఖ్యలో పార్ట్‌టైమ్ టీచర్లు పాల్గొన్నారు.

# తమిళనాడు రాష్ట్ర నూతన సిఎం గా బాధ్యతలు చేపట్టిన..

## జోసఫ్ విజయ్ కు శుభాకాంక్షలు తెలియజేసిన నవులంయారి శివారెడ్డి





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, మే 12 ;**

ఇటీవల జరిగిన తమిళనాడు రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధికంగా 108 అసెంబ్లీ స్థానాలు గెలిచి, డిఎంకే, అన్నాడిఎంకె కంచుకోటలను బద్దలు కొట్టి తమిళనాడు రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి గా ప్రమాణస్వీకారం చేసిన సినీ హీరో, పీవీకే పార్టీ అధ్యక్షులు జోసెఫ్ విజయ్ కి మాజీ జై భారత్ నేషనల్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థినవులూరి శివారెడ్డి తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

తమిళనాడు రాష్ట్ర ప్రజలకు చక్కని పరిపాలనను అందించి, అందరి మన్ననలు పొందాలని, ముఖ్యమంత్రి గామంచి పేరు,గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.



# హనుమజ్జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు

**జనసముద్రంన్యూస్, కారంపూడి, మే 12;**

హనుమజ్జయంతి సందర్భంగా కారంపూడి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ, రమాదేవి దంపతులు కారంపూడి పట్టణం లోని ఆంజనేయ స్వామి దేవాలయం లో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# సమస్యలును పరిష్కారించాలిని డిమాండ్.సిపిఐ.

## - సమస్యలపైన అధికారులు కు సిపిఐ నాయకులు వినతి.

**కుందుర్పి మే12, జనసముద్రం న్యూస్ ;**

మండల పరిధిలోని బెస్తరపల్లి గ్రామ వివిధ సమస్యలును గ్రామ సచివాలయంలో అధికారులు పరిష్కరించాలని సిపిఐ నాయకులు బికె, గోపాల్ డిమాండ్ చేశారు. మంగళవారం సీనియర్ సిపిఐ నాయకులు ,బి.కే. గోపాల్ ఆధ్వర్యంలో వివిధ సమస్యల ను పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ, ఆ గ్రామ సచివాలయం అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. గ్రామంలో కూలీలుకు ఉపాధి హామీ పథకం పనులు కల్పించాలని కోరారు, కూలీలకు పనిముట్లు అందజేయడంతో పాటు ,వేసవి కాలం దృష్ట్యా కూలీలు పనిచేసే చోటు నీడ కల్పించేలా టెంట్లు అందుబాటులో ఉంచి ,మజ్జిగ,ఓ,యం,ఆర్ ప్యాకెట్లు పంపణీ చేసేలా సదుపాయాలు



కల్పించాలని అన్నారు, ఉపాధి కూలీలకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని చెప్పారు, వివాదస్పద భూములుకు రిసర్వే పూర్తి చేసి, ఎవరి భూములు వాళ్లకి అప్పగించాలని ఆకాంక్షించారు, మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక కుందుర్పి బ్యాంకులో రెన్యువల్ కు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కుందుర్పి కెనరా బ్యాంక్ ఖాతా దారులు, రైతులు అధిక రద్దీ కారణంగా బెస్తరపల్లి గ్రామంలో ప్రభుత్వ బ్యాంకు ఏర్పాటుకు ప్రజా ప్రతినిధులు అధికారులు సహకరించి ఏర్పాటు చేయాలని డిమాండు చేశారు. అనంతరం వివిధ సమస్యల డిమాండ్ లుతో కూడిన వినతిపత్రాన్ని ఆ గ్రామసచివాలయంలో అధికారులుకు అందజేశారు. సచివాలయం అధికారి వారు ఈ సందర్భంగా స్పందించి మిసమస్యలును పై అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు,రామరాజు, ఎల్లప్ప, నాగరాజు, గంగప్ప, నాగభూషణ, బి. కే. విజయ్ కుమార్, జయప్ప, తిప్పేస్వామి, చలపతి, హిమాన్, నారాయణ, హిమం సాబ్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణపట్నం పోర్టు నుంచి వియత్నాంకు మొక్కజొన్న ఎగుమతి నౌక ప్రారంభం

**- నౌకను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, పోర్టు సీఈఓ జగదీష్ పటేల్**

**- 53,318 మెట్రిక్ టన్నుల మొక్కజొన్నతో వియత్నాంకు బయలుదేరిన ఎం.వి. పర్వరాజ్ నౌక**

**- రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక చర్యలు**

**నెల్లూరు, మే 12 : జనసముద్రం జిల్లా ప్రతినిధి**

నెల్లూరు జిల్లా రైతులు పండించిన మొక్కజొన్నకు మెరుగైన మార్కెట్ అవకాశాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యల్లో భాగంగా కృష్ణపట్నం పోర్టు నుంచి వియత్నాంకు మొక్కజొన్న ఎగుమతి నౌకను మంగళవారం ప్రారంభించారు.

మంగళవారం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ ఏకేపీఎల్ముఖ్య కార్యనిర్వాహణ అధికారి జగదీష్ పటేల్‌తో కలిసి కృష్ణపట్నం పోర్టులో మొక్కజొన్న ఎగుమతి నౌకను జెండా ఊపి ప్రారంభించారు.



ఎం.వి. పర్వరాజ్ పేరుతో బయలుదేరిన ఈ నౌక ద్వారా 53,318 మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను వియత్నాంకు ఎగుమతి చేస్తున్నారు.

ఈ ఏడాది జిల్లాలో మొక్కజొన్న పంట అధికంగా దిగుబడి రావడంతో రైతులకు గిట్టుబాటు ధరలు లభించేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్, వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ మొక్కజొన్న ఎగుమతులకు అవసరమైన ఏర్పాట్లు జిల్లా యంత్రాంగం చేపట్టింది.

మొక్కజొన్న ఎగుమతుల ద్వారా రైతులకు విస్తృత మార్కెట్ అవకాశాలు లభించడంతో పాటు, వ్యవసాయ ఉత్పత్తులకు అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ పెరుగుతుందని అధికారులు తెలిపారు. రైతుల ఆదాయం పెంచేందుకు ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యల్లో ఇది ఒక ముఖ్యమైన ముందడుగుగా పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పోర్టు అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల్లో ఎన్ఎమ్ఎమ్ఎస్ హాజరుపై అనుమానాలు

## తప్పుడు ఫోటోలు అప్లోడ్ చేస్తున్నారంటూ మేట్‌పై గ్రామస్తుల ఆరోపణలు

**పుల్లలచెరువు జనసముద్రం న్యూస్ న్యూస్ మే 13**

మార్కాపురం జిల్లా పుల్లలచెరువు మండలం పుల్లలచెరువు గ్రామ పంచాయతీలో ఉపాధిహామీ పథకంలో కొంతమంది కూలీలకు మేటుగా వ్యవహరిస్తున్న ఖాసీంవలి అనే వ్యక్తి పనికి రాని వారి ఫోటోలను ఎన్ఎమ్ఎమ్ఎస్ యాప్‌లో అప్లోడ్ చేస్తున్నాడని గ్రామంలో చర్చ జరుగుతోంది. సోమ, మంగళవారం రోజులలో అప్లోడ్ చేసిన ఫోటోలను పరిశీలిస్తే, తన వద్దనున్న లాగిన్‌ను దుర్వినియోగం చేస్తున్నాడనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పని గుర్తింపు సంఖ్య 100503 వద్ద పనికి వచ్చిన వారి కంటే ఎక్కువ మంది ఫోటోలు అప్లోడ్ చేయడం కూడా చర్చనీయాంశంగా మారింది.

జాబ్ కార్డు నెంబర్ 10724కు చెందిన జంగం వీరమ్మ, మస్టర్ రోల్ నెంబర్ 6122కు సంబంధించిన మహిళా కార్మికురాలు తన సొంత పనుల నిమిత్తం గుంటూరుకు వెళ్లి ఉండగా, మంగళవారం రోజు ఆమె ఉపాధి హామీ పనికి హాజరైనట్టుగా ఫోటోలు అప్లోడ్ చేయడం జరిగిందని గ్రామస్తులు చెబుతున్నారు.




అలాగే జాబ్ కార్డు నెంబర్ 11342, మస్టర్ రోల్ నెంబర్ 6126కు చెందిన దొడ్డిపల్లి సిద్దయ్య అనే వ్యక్తి ఉదయం నుంచే తన సొంత షాపులో పనిచేసుకుంటూ ఉన్నప్పటికీ, అతను కూడా ఉపాధి హామీ పనికి హాజరైనట్టుగా ఫోటోలు అప్లోడ్ చేయబడినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఇలా అనేక సందర్భాల్లో ఇదే తరహాలో ఫోటోలు అప్లోడ్ చేస్తున్నారని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి హామీ పథకాన్ని దుర్వినియోగం చేస్తున్న మేట్‌పై వెంటనే చర్యలు తీసుకుని, అతనికి ఉన్న లాగిన్‌ను రద్దు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. రాజకీయ నాయకుల అండదండలతో ఈ వ్యవహారం కొనసాగుతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

అలాగే పార్టీలకు అతీతంగా ప్రతి శ్రామికుడికి ఉపాధి హామీ పనులు కల్పించాలని, కేవలం ఇద్దరు లేదా ముగ్గురికే లాగిన్ ఇచ్చి అందరూ వారి వద్దకే వెళ్లి ఫోటోలు దిగే విధంగా వ్యవస్థ ఉండటం సరికాదని ఉపాధి హామీ శ్రామికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

గత సంవత్సరంలోనే 50 మంది శ్రామికులకు ఒక మేట్‌ను ఎంపిక చేసినందున, అర్హులైన వారికి లాగిన్‌లు మంజూరు చేసి ప్రతి ఒక్కరికీ సమానంగా ఉపాధి హామీ పనులు కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# చెత్త నుండి సంపద కేంద్రంలో అభివృద్ధి పనులు

**మొగల్తూరు మే 12 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు మండలం మొగల్తూరు పంచాయతీ పరిధిలో ఉన్న చెత్త నుండి సంపద కేంద్రంలో ఈరోజు పంచాయతీ ప్రత్యేక అధికారి త్రిశూల పాణి ఆధ్వర్యంలో గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు చెత్తను వినియోగంలోకి తీసుకువచ్చే లక్ష్యంతో ఏర్పాటు చేసిన చెత్త నుండి సంపద కేంద్రంలో అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు 3,40,000 పంచాయతీ నిధులతో నాలుగు వైపులా పెన్సింగ్, మరియు స్టోర్ రూమ్, వర్మీ కంపోస్ట్ ఏర్పాటుకు కావలసిన నీళ్లు పిచికారి కొరకై బోరు ఏర్పాటునకు ప్రజా ప్రతినిధుల సమక్షంలో. కేంద్రంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, చెత్త తాగునీటి వసతి, విద్యుత్ ఏర్పాట్లు వంటి పనులను అధికారులు చేపట్టారు.



గ్రామంలో సేకరించిన తడి, పొడి చెత్తను వేర్వేరుగా నిల్వ చేసి వాటిని పునర్వినియోగానికి అనుకూలంగా మార్చే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ఈ కేంద్రం పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే గ్రామ పరిశుభ్రత మెరుగుపడటంతో పాటు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని అధికారులు తెలిపారు.

గ్రామ ప్రజలు కూడా చెత్తను వేర్వేరుగా అందజేసి




పరిశుభ్ర గ్రామ నిర్మాణానికి సహకరించాలని కోరారు. కేంద్ర అభివృద్ధి పనులను స్థానిక ప్రజాప్రతినిధులు పరిశీలించి పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో జివిస్డబ్ల్యు డిప్యూటీ ఎంపీడీవో సూర్యనారాయణ, పంచాయతీ సెక్రెటరీ పరమానందరావు, మొగల్తూరు మండలం కూటమి నాయకులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు చిన్న పోలు శివారెడ్డి ఏడవ వర్ధంతి సందర్భంగా అన్నదానం

**రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ మే 12**
**(రైల్వే కోడూరు నియోజకవర్గ న్యూస్ ఇంచార్జ్ పాణ్యం లోకేష్ బాబు)**

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం గ్రామస్తులైన కీర్తిశేషులు చిన్న పోలు. శివారెడ్డి ఏడవ వర్ధంతి సందర్భంగా ప్రత్యేక అన్నదానం

అన్నసంతర్పణ దాతలు

చిన్న పోలు వెంకటసుబ్బారెడ్డి చిన్నపోలు శంకరమ్మ దంపతులు మరియు కోడలు వీణ మనవడు చౌహాన్ మనవరాలు సంకృతి ఓబులవారిపల్లి మండలంలోని పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు నేడు 13.05.2026 మధ్యాహ్నం ప్రత్యేక అన్నదాన కార్యక్రమం అన్నసంతర్పణ జరిపిస్తున్నట్లు జీవనజ్యోతి ఆనంద నిలయం వర్కింగ్ మేనేజర్ దట్టం రఘురామయ్య వంట ఏజెన్సీ ఆర్గనైజర్ ముంతాజ్ బీబీ చాన్ విశ్రాంత కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చల్లా లక్ష్మీకర్ రెడ్డి చైర్మన్ స్వామి ఒక ప్రత్యేక సమావేశం ద్వారా ఒక ప్రకటన ద్వారా తెలిపారు సమాజంలో ప్రతి ఒక్కరూ పిల్లల పుట్టిన రోజులకు పెద్దల పెళ్లి రోజులకు మరి ఏ ఇతర శుభకార్యాలకైనా అన్నదానం జరిపించదలచిన వారు ఒక వారం రోజులు ముందుగా క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు

9703105755,9030068619,9440883354,
8919311024.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram